

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శనివారం 8 మార్చి, 2025 | 8 పేజీలు

ఈ-శ్రమ్ నమోదుతో పథకాలు

కార్మికశాఖ అధికారి ఎ.వి.ప్రసాద్

విశాలాంధ్ర-యర్రగుంట్ల : అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక భద్రత కల్పించడంతో పాటు ప్రభుత్వ పథకాలు చేరేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన ఈ-శ్రమ్‌లో కార్మికులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని కార్మిక శాఖ అధికారి ఎ.వి.ప్రసాద్ అన్నారు. శుక్రవారం స్థానిక ఆర్టీసీ బస్టాండు ప్రాంగణంలో క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ-శ్రమ్ కార్డులను కార్మికులకు ఉచితంగా అందజేశారు. ఈ-శ్రమ్ కార్డు ఉంటేనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అందే అవకాశం ఉందని ఆయన గుర్తుచేశారు. అసంఘటిత రంగంలో పనిచేస్తున్న వారంతా అర్హులేనన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు రాధాకృష్ణ, నాగేష్, సిలార్, రవి, సూరయ్య, మల్లేష్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

జాతీయ రహదారి భూసేకరణ పనులు పూర్తి చేయండి:కలెక్టర్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : జిల్లాలో జాతీయ రహదారులకు సంబంధించి భూసేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాల్‌లో జాతీయ రహదారి భూసేకరణ పురోగతి పనులపై రెవెన్యూ, జాతీయ రహదారి అధికారులతో జాయింట్ కలెక్టర్ అదితి సింగ్‌తో కలసి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ జాతీయ రహదారి భూసేకరణకు సంబంధించి జిల్లాల్లో పెండింగ్‌లో ఉన్న సమస్యలన్నిటిని ప్రాధాన్యత క్రమంలో త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం జాతీయ రహదారులు నిర్మాణంకు ఎంతో ప్రాదాన్యతనిస్తున్న దృష్ట్యా జిల్లాలో నిర్మితమవుతున్న పలు ప్రాజెక్టుల జాతీయ రహదారుల భూసేకరణకు సంబంధించి అవరోధాలను అధికమించి పనులు వేగవంతం చేయాలన్నారు. దీనికి సంబం ధించి రెవిన్యూ డివిజనల్ అధికారులు, తహశీల్దార్లు, జాతీయ రహదారుల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. జాతీయ రహదారి భూసేకరణ పనుల త్వరితగతిన పూర్తవడానికి ప్రత్యేక బృందాలుగా ఏర్పడి కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకొని పూర్తి చేయాలన్నారు. జాతీయ రహదారి భూసేకరణ పెండింగ్ పనులు సంబంధిత ఆర్డీఓ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తొలుత జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ జాతీయ రహదారి భూసేకరణ పనుల పురోగతి పై ఆయా పనుల వారిగా అధికారులతో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హైవేస్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటపతి, ఎన్‌హెచ్ఏఐ ప్రాజెక్ట్ డైరెక్టర్ కృష్ణ రెడ్డి, ఆర్ అండ్ బి ఈఈ నేషనల్ హైవేస్ అధికారులు, పులివెందుల ఆర్డీవో చెన్నయ్య, జమ్మలమడుగు ఆర్డీఓ సాయి శ్రీ, బద్వేల్ ఆర్డీఓ చంద్రమోహన్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ఏడుకొండలు కలెక్టరేట్ సెక్షన్ అధికారుల పాల్గొన్నారు.

నాటు సారాను నిర్మూలిద్దాం:కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటి: నాటు సారాను నిర్మూలించి భవిష్యత్తు తరాలకు బంగారు బాట వేద్దామని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు. శుక్రవారం మధ్యాహ్నం కె.వి పల్లి మండలం జిల్లేలు మంద గ్రామంలో జిల్లా ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో నాటు సారాయి నిర్మూలనపై అవగాహన కల్పించేందుకు ఏర్పాటుచేసిన నవోదయము 2.0 కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ నాటు సారా పై ప్రజల్లో అవగాహన కల్పించి నాటు సారా నిర్మూలన కోసం రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిందని, గ్రామాలలో, పట్టణాలలో అవగాహన సదస్సులు నిర్వహించి నాటు సారా వల్ల ప్రజలకు కలిగే ఆర్థిక సామాజిక ఇబ్బందులపై

2

జన ఔషధి మందులు బ్రాండెడ్ మందులు

జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. నాగరాజు

విశాలాంధ్ర:-కడప : జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. నాగరాజు మరియు ఔషధ తనిఖీ అధికారి మాధవి కడపలోని నాగరాజుపేట నందు గల ప్రధానమంత్రి జన ఔషధీ మందుల షాపు నందు ఏడవ జన ఔషధ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి మరియు డ్రగ్ ఇన్స్పెక్టర్ మాధవి మాట్లాడుతూ జనరిక్ మందులు బ్రాండెడ్ మందులతో సమానమైన నాణ్యతను,పనితనాన్ని కలిగి ఉంటాయని తెలియజేశారు.జనరిక్ మందులు చౌక ధరలలో లభిస్తాయనీ,కాబట్టి అవి నాసిరకమైన మందులనీ జనాలలో అపోహ ఉందని అది ఎంత మాత్రమూ నిజం కాదని తెలియజేశారు. ప్రజలకు తక్కువ ధరలలో నాణ్యమైన మందులు అందించాలనే ఉద్యేశముతో కేంద్ర ప్రభుత్వం ఈ ప్రధానమంత్రి జన ఔషధీ కేంద్రాలను ఏర్పాటు చేశారని, ఈ జన ఔషధీ కేంద్రాలలో లభించే మందులు బయట దొరికే బ్రాండెడ్ మందుల కంటే 50% నుంచి 80% వరకు తక్కువ ధరలకు లభిస్తాయని తెలియజేశారు. ప్రధానమంత్రి జన్ ఔషది ప్రాజెక్ట్ క్రింద "జన ఔషధీ సుగం" అనే మొబైల్ యాప్,గూగుల్ ప్లే స్టోర్ మరియు ఆపిల్ స్టోర్ నందు అందుబాటులో ఉందని,ఈ మొబైల్ అప్లికేషన్ ద్వారా మనకు అవసరమైన ఔషధాల ధర, లభ్యత మరియు మన సమీప జన ఔషధ కేంద్రం గురించి సమాచారాన్ని ఎప్పుడైనా,ఎక్కడైనా పొందవచ్చు అని తెలిపారు. ఈ జన ఔషధీ కేంద్రాలలో మధుమేహం,రక్తపోటు మరియు గ్యాస్ట్రో మొదలైన అన్ని ప్రధాన విభాగాల ఔషధాలు అందుబాటులో ఉంటాయని తెలియజేశారు. జన ఔషధీ కేంద్రాన్ని తెరవడానికి దరఖాస్తు చేసుకోవలసిన వెబ్ సైట్ జీుఅ ఖబంష్ట్రఎష్ట్రఱ. ష్ట్రశీజ. ఱఅ అని తెలియజేశారు. ఈ ప్రధానమంత్రి జన ఔషధీ కార్యక్రమంలో డాక్టర్ వరుణ్, డాక్టర్ ఉబేదుల్లా,ఎపడమాలజిస్ట్ కాజా మొహిదీన్, ఏ.ఎం. ఓ వెంకటరెడ్డి, డిప్యూటీ డెమో రమణమ్మ, ఫార్మసీ సూపర్వైజర్ ఇంచార్జ్ శివ ప్రసాద్, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నాగరాజుపేట, ఫార్మసీ ఆఫీసర్స్, సూపర్వైజర్లు ఏ.ఎన్.ఎమ్స్ మరియు ఆశలు పాల్గొన్నారు.

అన్నమాచార్య విశ్వవిద్యాలయంలో ఘనంగా మహిళా దినోత్సవం

విశాలాంధ్ర -రాజంపేట: మహిళా సాధికారత, వారి పాత్రను ప్రోత్సహించేందుకు అన్నమాచార్య విశ్వవిద్యాలయంలో మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా మహిళల సాధికారత గురించి వివిధ రంగాలకు చెందిన అతిథులు ప్రసంగించారు.డా. పి. పద్మా, రిజిస్ట్రార్, వైవీ యూనివర్శిటీ, కడప, మాట్లాడుతూ, విద్య ద్వారా మహిళలు తమ జీవితాన్ని మెరుగుపర్చుకోవడం ఎంత ముఖ్యమో వివరించారు. ఆమె తన ప్రసంగంలో విద్య అనేది ప్రతి మహిళకు సత్తా, గౌరవం, ఆర్థిక స్వాతంత్ర్యాన్ని అందించే శక్తివంతమైన ఆయుధమని తెలియజేశారు. మహిళా విద్యను ప్రోత్సహించేందుకు ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యలను వివరించడంతో పాటు, సహకార సంఘాలు, స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు ఆర్థికంగా స్వయం సమృద్ధిని సాధించగలరని సూచించారు. భావ్య మహిళలు కుటుంబ జీవితానికి మూలస్థంభాలు కాబట్టి, వారు సామాజిక అభివృద్ధికి గొప్ప సహకారం అందించగలరని చెప్పారు. ఆమె తన ప్రసంగంలో మహిళలు శక్తివంతమైన నాయకత్వ లక్షణాలను కనబరచగలరని, కుటుంబ, ఉద్యోగ జీవితం మధ్య సమతుల్యతను సాధించగలరని వివరించారు. స్త్రీలు వ్యాపారం, స్టార్టప్‌లు మొదలుకొని పాలిటిక్స్ వరకూ అన్ని రంగాల్లో తమ ప్రతిభను నిరూపించుకోవాల్సిన అవసరముందని ఆమె పేర్కొన్నారు. ఆర్థిక స్వతంత్రత సాధించేందుకు మైక్రోఫైనాన్స్, స్టార్టప్ ప్రోత్సాహక పథకాలను ఉపయోగించుకోవాలని సూచించారు. మౌనిక మహిళలు తమ గమ్యాలను నిర్దేశించుకో వడానికి ధైర్యంగా ముందుకు రావాలని, ప్రతి ఒక్కరూ ఒక లక్ష్యాన్ని సాధించాలనే పట్టుదల కలిగి ఉండాలని అన్నారు. ఆమె విద్యార్థినులకు ప్రత్యేకంగా ఉపదేశిస్తూ, తమ విద్యను పూర్తి చేయడంపై దృష్టి పెట్టాలని, అవకాశాలను పూర్తిగా ఉపయోగించుకోవాలని సూచించారు. యువతిలో ఆత్మవిశ్వాసం పెంచుకోవడం ద్వారా వారు విజయపథంలో దూసుకెళ్లగలరని, సాంకేతిక రంగంలో మహిళల భాగస్వామ్యం పెరగాలని, అనేక కొత్త అవకాశాలను అన్వేషించాలని సూచించారు.ఈ కార్యక్రమానికి డా.సి. గంగిరెడ్డి (కులపతి, అన్నమాచార్య విశ్వవిద్యాలయం), డా. ఈ. సాయి బాబా రెడ్డి (ఉపకులపతి, అన్నమాచార్య విశ్వవిద్యాలయం), సి. అక్షయ్ రెడ్డి (ప్రో చాన్సలర్, అన్నమాచార్య విశ్వవిద్యాలయం), సి. యల్లా రెడ్డి (వైస్ చైర్మన్, అన్నమాచార్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్, రాజంపేట) మరియు ఇతర గౌరవనీయులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.అలాగే, డా. ఎస్.ఎం.వి. నారాయణ (ప్రిన్సిపాల్, అన్నమాచార్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్, రాజంపేట), డా. ఎన్. మల్లికార్జున

2

నాటు సారాను నిర్మూలిద్దాం:కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి) జరుగుతుందన్నారు. నాటు సారా తయారీ, రవాణా, అమ్మకాలపై ఫిర్యాదులను రాష్ట్రస్థాయి కంట్రోల్ రూమ్ లో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్-14405 కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చున్నారు. నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా ప్రతి పౌరుడు నాటుసారా నిర్మూలనకు కట్టుబడి ఉంటానని తన వంతు బాధ్యతగా నాటు సారా నిర్మూలించేందుకు కృషి చేస్తానని తెలిపే ప్రతిజ్ఞతో కార్యక్రమాన్ని ముగించారు. ఎక్సైజ్ శాఖ అధికారులు మాట్లాడుతూ 2018లో నవోదయం 1.0 కార్యక్రమాన్ని ఒంగోలులో ప్రారంభించడం జరిగిందని, మళ్లీ నవోదయం 2.0 కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించింది అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఈశ్వరమ్మ, సర్పంచ్ కృష్ణవేణి, వివిధ శాఖల జిల్లా అధికారులు, జిల్లా ఎక్సైజ్ శాఖ సిబ్బంది, పోలీస్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అన్నమాచార్య విశ్వవిద్యాలయంలో ...

(మొదటి పేజీ తరువాయి) రావు (రిజిస్ట్రార్, అన్నమాచార్య విశ్వవిద్యాలయం), డా. ఎం. సుబ్బారావు (డీన్, స్టూడెంట్ అఫైర్స్, అన్నమాచార్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్, రాజంపేట), డా. ఎన్.ఆర్. గౌతమి (మహిళా సాధికారత కేంద్రం సమన్వయకర్త) ఈ కార్యక్రమంలో పాల్గొని, మహిళా సాధికారతపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. వారు మహిళలకు విద్య మరియు పరిశోధన రంగాల్లో మరింత మద్దతు అందించాల్సిన అవసరాన్ని తెలియజేసి, యువతికి మంచి మార్గదర్శకత్వం అందించేందుకు తమ సపోర్ట్ అందిస్తామని చెప్పారు.కార్యక్రమం చివర్లో మహిళా సాధికారతలో విశేషమైన కృషి చేసిన వారికి ప్రశంసా పత్రాలు అందజేయడంతో పాటు, విద్యార్థులకు మార్గదర్శకత్వం అందించేందుకు ప్రత్యేకంగా కొన్ని చర్చలు కూడా నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమం అన్నమాచార్య విశ్వవిద్యాలయం క్వాడాంగిల్ ప్రాంగణంలో నిర్వహించబడింది. మహిళా సాధికారతను ప్రోత్సహించేందుకు, విద్య, ఆర్థిక స్వాతంత్ర్యం, స్వయం ఉపాధిని పెంపొందించుకోవడం ఎంత ముఖ్యమో ఈ కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరికీ స్పష్టంగా అవగాహన కలిగింది.

వాహన చోదకులు తప్పు చేస్తే చర్యలు: ఎస్సై

విశాలాంధ్ర- అట్లూరు: వాహన చోదకులు తప్పు చేస్తే అధిక మొత్తంలో అపరాధ రుసుము చెల్లించాల్సి ఉంటుందని అట్లూరు ఎస్సై రామకృష్ణ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం అట్లూరు పోలీస్ స్టేషన్ లో విలేకరులతో మాట్లాడుతూ వాహనాలు నడిపేవారు ఎటువంటి తప్పులు లేకుండా సక్రమంగా వాహనాలు నడిపితే పరవాలేదు గానీ ఇకనుంచి ఏమాత్రం నిర్లక్ష్యం వహించి లైసెన్సులు లేకుండా వాహనాలు నడపడం ,లైసెన్స్ లేని వారికి వాహనాలు ఇవ్వడం, అతివేగంగా వాహనా ల్ని నడపడం, ఇన్సూరెన్స్ చేయించకపోవడం తదితర తప్పులు ఏమైనా చేసి ఉంటే ప్రభుత్వానికి భారీగా అపరాధ రుసుం చెల్లించుకోవలసి వస్తుందని అన్నారు. ఈ మేరకు నూతన వాహనదారుల వాహన చట్టంలో సవరించిన అపరాధ రుసుం వివరాలను ప్రభుత్వం పొందుపరుస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని ఈ సందర్భంగా తెలియజేశారు. లైసెన్స్ లేని వ్యక్తికి వాహనదారుడు తన వాహనాన్ని ఇచ్చే పక్షంలో ఆ వ్యక్తి పోలీసులకు గాని, రవాణా శాఖ అధికారులు గానీ తనిఖీల నిర్వహించి సప్పుడు పట్టుబడితే ఇంతవరకు చెల్లిస్తూ వస్తున్న 1000 రూపాయలు అపరాధ రుసుం తాజాగా పెంచిన రేట్లు మేరకు 5 వేల రూపాయలు వరకు చెల్లించుకోవలసి వస్తుందని తెలిపారు. ఇదేవిధంగా లైసెన్స్ లేకుండా వాహనం నడిపే వ్యక్తికి ఇంతవరకు 5 వందల రూపాయలువసూలు చేయగా, నూతన చట్ట ప్రకారం 5 వేల రూపాయలు వరకు వసూలు చేస్తామని తెలిపారు. మైనర్ వాహనం నడిపితే ఇంతవరకు 5 వందలు వసూలు చేస్తుండగా, ఇప్పుడు దానిని 10 వేలకు పెంచారన్నారు. అతివేగంగా వాహనాలను నడిపితే చిన్న వాహనాలకు ఇంతవరకు 4 వందలు వసూలు చేస్తుండగా, ఇప్పుడు దాని మొత్తాన్ని 10 వేల రూపాయలకు, పెద్ద వాహనాలకు 5 వందలు వసూలు చేస్తుండగా, ఇప్పుడు 2 వేల వరకు వసూలు చేస్తున్నట్లు తెలిపారు. వాహనాన్ని ప్రమాదకర రీతిలో నడిపే పక్షంలో ఇంతవరకు వేయి రూపాయలు వసూలు చేస్తుండగా, మొదటిసారి పట్టుపడితే 2 వేల అపరాధ రుసుం వసూలు చేస్తారు. రెండవసారి గాని పట్టుబడితే దానిని 10వేల వరకు వసూలు చేయనున్నట్లుగా ఉత్తర్వులు అందాయని తెలిపారు.

టిడిపి కూటమి వార్షిక బడ్జెట్ కూతల, కోతల బడ్జెట్: తులసిరెడ్డి



విశాలాంధ్ర-పులివెందుల: శుక్రవారం కూటమి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రాష్ట్ర బడ్జెట్ కూతల, కోతల, అప్పుల, త్రాగుబోతుల బడ్జెట్ అని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి ధ్వజమెత్తారు. శనివారం పులివెందులలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మొత్తం బడ్జెట్ రూ.3,22,359 కోట్లలో రూ. 1,04, 383 కోట్లు అప్పు అన్నారు. గతంలో వైకాప్రభుత్వం శక్తికి మించి అప్పు చేసిందని చెప్పిన కూటమి ప్రభుత్వం అంతకు మించి అప్పు చేయడం విడ్డూరంగా ఉందని, కోడలికి బుద్ధి చెప్పి అత్త తెడ్డు నాకింది అన్నట్లుంది అని తులసి రెడ్డి ఎద్దేవా చేశారు. కేంద్రంలో, రాష్ట్రంలో కూటమి అధికారంలో వున్నప్పటికీ కేంద్రం నుండి గ్రాంట్లు తేవడంలో చంద్ర బాబు ప్రభుత్వం ఘోరంగా విఫలమయిందన్నారు. మీడియా సమావేశంలో పులివెందుల నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కేతిరెడ్డి తిరుపాల్ రెడ్డి, తమ్మిశెట్టి వెంకటేష్ నాగరాజు, శివ, అమర్, ఉత్తన్న, రాజు, ఐచర్ రమణ తదితరులు పాల్గొన్నారు.

మేయర్, ఎమ్మెల్యే ఆధిపత్య పోరులో -కుంటుపడుతున్న నగరాభివృద్ధి

సిపిఐ నగర కార్యదర్శి యన్. వెంకట శివ

విశాలాంధ్ర-కడప రూరల్ : తొమ్మిది నెలల కూటమి ప్రభుత్వ పాలనలో, ఎమ్మెల్యే మేయర్ ఆధిపత్య పోరులో కడప నగరాభివృద్ధి కుంటుపడిందని సిపిఐ నగర కార్యదర్శి యన్.వెంకట శివ విమర్శించారు. శుక్రవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో నగర నాలుగు జోన్ ల భాద్యుల సమావేశం సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు సావంత్ సుధాకర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వెంకట శివ మాట్లాడుతూ నగరాభివృద్ధి పెండింగ్ పనులను పరిపూర్తి చేయడంలో ప్రజా ప్రతినిధుల,నాయకుల, అధికారుల, కాంట్రాక్టర్ల చిత్తశుద్ధి కరువైందన్నారు. 15 వ ఆర్థిక సంస్థ నిధులతో ప్రతిపాదించిన నగరాభివృద్ధి పనులు, గత ప్రభుత్వంలో ప్రారంభించబడిన పనులు నత్త నడకన సాగుతుండటం, చాలా పనులు ప్రారంభమేకాకపోవడం దారుణమన్నారు. కడప నగరంలో ఏదేచ్ఛగా అడుగడుగునా ప్రోటోకాల్ సమస్య ఎదురై ఆధిపత్య పోరులో సంబంధిత అధికారులు ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దీర్ఘకాలిక సమస్యలుగా ఉన్న త్రాగునీటి శాశ్వత సమస్య, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, బుగ్గ వంక బ్యూటిఫికేషన్ తదితర అభివృద్ధి పనులను నిధుల లేమితో పాలక ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయన్నారు. కడప నగరంలో, శివారు ప్రాంతాల్లో రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం మూలంగా ప్రభుత్వ స్థలాలు ఏదేచ్ఛగా అన్యాక్రాంతమవుతున్నాయన్నారు.ఎమ్మెల్యే ఇంటికి కూతవేటు దూరంలో ప్రభుత్వ స్థలాన్ని చదును చేసి కబ్జా చేయాలని చూసిన వారిపై ఎటువంటి చర్యలు లేవన్నారు. కలెక్టరేట్ ఎదురుగా కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూమి పొజిషన్లో అక్రమార్కులు ఉన్నప్పటికీ కేవలం బోర్డుపెట్టి రెవెన్యూ అధికారులు చేతులు దులుపుకున్నారని విమర్శించారు. స్థానిక సమస్యల పరిష్కారం కోసం త్వరలో కడప కార్పొరేషన్ కార్యాలయం వద్ద సిపిఐ ఆందోళన చేపడుతున్నట్లు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వ ఎన్నికల హామీ మేరకు ఇళ్ల స్థలాల అర్జీలు స్వీకరించాలని, విచారించి అర్హుల జాబితాను రూపొందించాలని, ఇళ్ల స్థలాలు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని మరో మారు ఆందోళన చేపడుతున్నట్లు పేర్కొన్నారు.ఈ సమావేశంలో సిపిఐ నగర సిపిఐ జోన్ ల నాయకులు మల్లికార్జున,బ్రహ్మం,శంకర్ నాయక్, మునయ్య,నాగరాజు, నరసింహారావు, పకీరప్ప, అరుణ్,చంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఎస్సారైటీలో ముందస్తు మహిళా దినోత్సవం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాలలో ఏబిఆర్ఎస్ఎం ఆధ్వర్యంలో అహిలియా భాయ్ జన్మదినోత్సవం మరియు మార్చ్ 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవము పురస్కరించుకొని ముందస్తు మహిళా దినోత్సవాన్ని నిర్వహించడం జరిగిందని ప్రిన్సిపాల్ డా.పాండురంగన్ రవి తెలిపారు. ఈ సందర్భంగా ఏబిఆర్ఎస్ఎం కో ఆర్డినేటర్ చిన్న సురేష్ బాబు(సివిల్ హెచ్.ఓ.డి) మాట్లాడుతూ అహిలియ భాయ్ జీవిత విశేషాలను తెలియజేశారు. వైస్ ప్రిన్సిపాల్ డా.ఏ.వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ అహిలియా భాయ్ 19ఏళ్ల వయసులోనే బ్రిటీష్ సైన్యమును ఎదిరించి మహిళలకు సమాజములో గౌరవమును సంపాదించిపెట్టిందన్నారు. విద్యార్థి నులు మాట్లాడుతూ అహిలియా భాయ్ దాతృత్వము, బహుళ దేవాలయాల నిర్మాణము, బావులు, శిల్పకళను ప్రోత్సహించి మహిళా లోకానికి మార్గదర్శకురాలు అయ్యారు అని అన్నారు. అనంతరం ముందస్తు మహిళా దినోత్సవమును పురస్కరించుకొని మహిళా అధ్యాపకురాళ్లకు కానుకలు అందజేశారు. ఈ సందర్భంగా ఛైర్మెన్ బిసిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీరకుమార్ రెడ్డి, కరస్పాండెంట్ వీరకళ్యాణ్ రెడ్డిలు మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు.

వాటర్ మెన్ ముఖాల్లో చిగురించిన చిరునవ్వు

ఎమ్మెల్యే నల్లారి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన వాటర్ ప్లాంట్స్ సిబ్బంది

విశాలాంధ్ర- పీలేరు: పీలేరు రాష్ట్ర వ్యాప్తంగా వాటర్ ప్లాంట్స్ లో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి వేతనాలు ఇవ్వాలని అసెంబ్లీలో శాసనసభ్యులు కిషోర్ కుమార్ రెడ్డి సంబంధిత మంత్రి వర్గాన్ని కోరడం సంతోషాన్ని వ్యక్తం వ్యక్తం చేసారు.పీలేరు పట్టణంలోని కటువ కాలువ వీధి లో ఉన్న వాటర్ ప్లాంట్ దగ్గర పలువురు వాటర్ మాన్ ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పీలేరు మండల తెలుగు యువతఅధ్యక్షులు నల్లారి రియాజ్ తో పాటు నాగరత్నమ్మ, చంద్రమ్మ, లక్ష్మి, నందిని, అహ్మద్, ఖాజా, రెడ్డి, షఫీ, ఖాలిద్,అమనుల్లా, అశోక్, భాస్కర్, రెడ్డి బషీర్ చాన్ బాషా ఫయాజ్, గౌస్ బాషా, గోవర్ధన్, మల్లికార్జున నసీర్ అహ్మద్ ప్రసాద్ రాజశేఖర్ రమేష్ షౌకత్ అలీ, ఏడుకొండలు, వెంకట చలపతి, టిడిపి నాయకులు, కార్యకర్తలు, నల్లారి అభిమానులు వాటర్ ప్లాంట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

నేడు మహిళా సాధికారత దినోత్సవం

విశాలాంధ్ర- పీలేరు: మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని స్వయం శక్తితో ముందుకెళ్ళన్న పీలేరు పట్టణ మహిళలలో ప్రముఖులైన పీలేరు పట్టణంలోని ప్రఖ్యాతిగాంచిన మాధవి హాస్పిటల్ నిర్వాహకులు ప్రముఖ వైద్యులు డాక్టర్ ఏ మాధవి రెడ్డి ఏజే హాస్పిటల్ నిర్వాహకులు ప్రముఖ వైద్యులు డాక్టర్ బి జెన్నిఫర్ పీలేరులో అగ్రగామిగా ఉన్న వివిఎస్ఎన్ సిద్ధార్థ పాఠశాలల అధినేత్రి మాధవి,షి యోగ సంస్థ నిర్వాహకురాలు పి వి ఎస్ లక్ష్మి లు పేర్కొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూమహిళా సాధికారత (లేదా స్త్రీ సాధికారత) అనేది మహిళల దృక్కోణాలను అంగీకరించడం, వాటిని వెతకడానికి ప్రయత్నం చేయడం. విద్య, అవగాహన, అక్షరాస్యత, శిక్షణ ద్వారా మహిళల స్థితిని పెంచడం వంటి అనేక మార్గాల్లో నిర్వచించబడవచ్చు. మహిళల సాధికారత వివిధ సామాజిక సమస్యల ద్వారా జీవితానికి సంబంధించిన నిర్ణయాలు తీసుకోవడానికి మహిళలను సన్నద్ధం చేసి, అనుమతిస్తుంది. మహిళా సాధికారత అభివృద్ధి, ఆర్థిక శాస్త్రంలో ముఖ్యమైన చర్చనీ యాంశంగా మారింది. ఆర్థిక సాధికారత మహిళలకు వనరులు, ఆస్తులు, ఆదాయాన్ని నియంత్రించడానికి, ప్రయోజనం పొందేందుకు అనుమతిస్తుంది. ఇది ప్రమాదాన్ని నిర్వహించే సామర్థ్యాన్ని, మహిళల శ్రేయస్సును మెరుగుపరచడంలోకూడా సహాయపడుతుందని అన్నారు. ప్రభుత్వాలు కూడా మహిళాల కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలన్నారు.

బేసిక్ ప్రైమరీలను కాపాడుకోవడానికి ఉద్యమిస్తాం: ఎస్టీయూ

విశాలాంధ్ర-వేంపల్లి: అసంబద్ధంగా తరగతుల విలీనాన్ని చేస్తూ బేసిక్ ప్రైమరీ పాఠశాలలను రద్దు చేయాలని చూస్తే ఉద్యమిస్తామని యస్.టి.యు కడప జిల్లా ప్రధాన కార్యదర్శి నర్రెడ్డి సంగమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం నాడు వారు వేంపల్లి కేంద్రంగా విలేకరులతో మాట్లాడుతూ 117 జీవో రద్దు పేరుతో పాఠశాలల పునర్విభజన ప్రక్రియ లో భాగంగా మోడల్ ప్రైమరీ పాఠశాలలను ఏర్పరుస్తున్నామని చెబుతూ బేసిక్ ప్రైమరీ పాఠశాలలలోని మూడు నాలుగు ఐదు తరగతుల విద్యార్థులను ఐదు కిలోమీటర్ల పరిధిలోని మోడల్ ప్రైమరీలకు విలీనం చేస్తూ మండల స్థాయి అధికారులు నివేదికలు సిద్ధం చేస్తున్నారని ఈ క్రమంలో బేసిక్ ప్రైమరీ పాఠశాలల తల్లిదండ్రుల అభిప్రాయా లను గాని ఎస్ఎంసి కమిటీ సభ్యుల తీర్మానాన్ని కానీ పరిగణలోకి తీసుకోకపోవడం తగదన్నారు.

పాస్‌పోర్టు పోయినది

అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు టౌన్ న్యూ క్రిష్ణానగర్‌లోని డోర్ నెం. 7/329-2లో నివాసం ఉంటున్న ఓబిలి శంకరమ్మ W/o ఓబిలి వెంకటయ్య (52)కు చెందిన పాస్‌పోర్టు నెం. U 9667647 పాస్‌పోర్టు తీసుకుని జెరాక్సు కోసం ఆటోలో వస్తున్న సమయంలో మార్గమధ్యలో పడిపోయింది. వెతికినా కనిపించలేదు. ఎవరికైనా దొరికి ఉంటే మొబైల్ నెం. 8143095491కు ఫోన్ చేస్తే వచ్చి తీసుకుంటాము.

10వ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: వాసవి క్లబ్ సిరిపురం ప్రొద్దుటూరు ప్రెసిడెంట్ గుండా.పద్మనాభయ్య ఆధ్వర్యంలో మలిపెద్దు రాజేశ్వం రావు(రిటైర్డ్ ఎస్బీఐ మేనేజర్) ఆర్ధిక సహకారంతో దుగ్గిబాలయ్య చిన్న సంజీవమ్మ మున్సిపల్ హైస్కూల్ (డీబీసీఎస్)లో 10వ తరగతి చదువుతున్న 31మంది విధ్యార్ధులకు టెన్త్ పబ్లిక్ పరీక్షలను దృష్టిలో ఉంచుకొని వారి ఉపయోగార్ధము 10వేలు విలువైన స్టూడెంట్స్ కిట్(ప్యాడ్, జామెట్రీ బాక్స్, స్కేల్, పౌచ్, పెన్సిల్, పెన్స్) మొదలైన వస్తువులు ఉచితంగా అందజేశారు. ఈ సంధర్భంగా దాత రాజేశ్వర రావు మాట్లాడుతూ 10వ తరగతి విధ్యార్ధులు అందరూ పరీక్షలు బాగా రాసి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ప్రెసిడెంట్ గుండా పద్మనాభయ్య మాట్లాడుతూ వాసవి క్లబ్ తరపున తాము ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నామని వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలోపాఠశాల హెడ్మాష్టర్ లక్ష్మి నరసమ్మ,వాసవి క్లబ్‌సభ్యులు పాల్గొన్నారు.

కరపత్రాలు విడుదల

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: రతనాల రాయలసీమ రాళ్లసీమగా మారటానికి, కరువు కాటకాల్లో విలయతాండం చేస్తున్న విధ్యార్ధులు, యువకులు, కార్మికులు, రైతుల ఆర్తనాధలకు పాలక, ప్రతిపక్ష ప్రజా ప్రతినిధులే ప్రధాన కారణం అని ఆంధ్రప్రదేష్ రాష్ట్ర అభివృద్ధి వేదిక స్టేట్ కన్వీనర్ గంజికుంట నాగరాజు పేర్కొన్నారు. కోస్తాకు కృష్ణ నీళ్లు, రాయలసీమకు కన్నీళ్లా..ఇది కేవలం ప్రజాప్రతినిధుల రాజకీయ స్వలాభం కోసం చేస్తున్న కుట్రలో భాగమేనని, సీమ ప్రాంత వాసులకు విద్యా, వైద్యం, ఉపాధి, కార్మిక, రైతాంగ, కర్శక, నిరుద్యోగ యువతకు ఏమాత్రం న్యాయం చేయలేదని, ఈ రాయలసీమ సమగ్ర అభివృద్ధి కోసం పలు కీలక అంశాలపై ఉమ్మడి కడప జిల్లా చర్చా వేదికను ఈ నెల 9వ తేదిన ప్రొద్దుటూరులో నిర్వహిస్తున్నట్లు నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను ఆయన విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు ఏవి రమణ, వీరనారాయణ రెడ్డి, రైతు కూలీలు ఎర్ర వెంకటేష్, నాగిశెట్టి ప్రసాద్, ప్రసాద్, మాధవరెడ్డి, భీమరాజులు పాల్గొన్నారు.

నిరంతరం శ్రమిస్తే గొప్పచిత్రాకారుల జాబితాలో మీరూ చిత్రకారుడు

ప్రిన్సిపల్ ఆచార్య ఎస్. రఘునాథ్ రెడ్డి

విశాలాంధ్ర-కడప వైవీయూ : చిత్రకారుడిగా రాణిం చాలనే తపన అణు వణువునా నింపుకొని నిత్యము శ్రమిస్తే ప్రపంచ చిత్రకారుల జాబితాలో మీరు ఉంటారని యోగివేమన విశ్వవిద్యాలయ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎస్. రఘునాథ్ రెడ్డి అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మొట్టమొదటి చిత్రకారుడు దామెర్ల రామారావు జయంతి కార్యక్రమాన్ని విశ్వవిద్యాలయ ఫైన్ ఆర్ట్స్ శాఖ విభాగాధిపతి డాక్టర్ కోట మృత్యుంజయరావు ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రామారావు చిత్రపటానికి ప్రధాన ఆచార్యులు ఆచార్య ఎస్ రఘునాథ్ రెడ్డి, కోట మృత్యుంజయరావు అధ్యాపకులు విద్యార్థులు పూలమాలలు పుష్పాలు సమర్పించి, నివాళులర్పించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆచార్య రఘునాథరెడ్డి మాట్లాడుతూ స్వాతంత్రానికి పూర్వమే అసాధారణ పరిస్థితుల్లో చిత్రకారుడుగా దామెర్ల రామారావు రాణించారంటే ప్రస్తుత సాంకేతిక యుగంలో మీరు మరింత ఉన్నతమైన స్థితికి చేరుకోగలరన్నారు. విశ్వవిద్యాలయ విద్యార్థిగా కీర్తి ప్రతిష్టలు తీసుకువచ్చే చిత్రకారులుగా నిలవాలని ఉద్బోధించారు. ఫైన్ ఆర్ట్ శాక విభాగాధిపతి డాక్టర్ కోటామృత్యుంజయరావు మాట్లాడుతూ దామెర్ల రామారావు జీవిత చరిత్ర లోని ముఖ్య అంశాలను గుర్తుకు తెచ్చారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కె. రెడ్డి శేఖర్ రెడ్డి బి. చిన్న రాయుడు బి. ఈరప్ప, వాసవి, ఎస్. చంటి, విద్యార్థులు పాల్గొన్నారు.

పేదలకు రేషన్ పంపిణీ చేసిన ఖలీల్ సయ్యద్

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ముస్లింలకు పవిత్రమైన పండుగ రంజాన్ ను పురస్కరించుకుని ముస్లిం ఐక్య వేదిక రాష్ట్ర అధికార ప్రతినిధి ఖలీల్ సయ్యద్ శుక్రవారం శెట్టిగుంట గ్రామ పంచాయతీ పరిధిలోని జ్యోతి కాలనీలోని నిరుపేదలకు విలువైన రేషన్ సరుకులు అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా ఖలీల్ మాట్లాడుతూ అల్లాహ్ నాకు ఇచ్చిన దానంలో పేదలకు కూడ హక్కు ఉంటుంది కాబట్టి ప్రతి సంవత్సరం జకాత్ పంపిణీ చేస్తున్నామన్నారు.పేదలు అందరూ ఖలీల్ సయ్యద్ కు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేసి నిజాయితీ చాటుకున్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు

కడప జిజిహెచ్ డిప్యూటీ కలెక్టర్ యు. రంగస్వామి

విశాలాంధ్ర-కడప : సమాజంలో మహిళలు అని రంగాల్లో రాణిస్తున్నారని, వారికి ప్రత్యేక స్థానం ఉందని, ఎల్లవేళలా వారిని గౌరవించాలని కడప ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి డిప్యూటీ కలెక్టర్ యు. రంగస్వామి అన్నారు. ప్రభుత్వ డాక్టర్ అసోసియేషన్ రిమ్స్ యూనిట్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ముందస్తు వేడుకలను శుక్రవారం కడప ప్రభుత్వ వైద్యశాల కాన్ఫరెన్స్ హాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీఎంఈ, జిఎంసి ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ సురేఖ చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డిప్యూటీ కలెక్టర్ యు. రంగస్వామి మాట్లాడుతూ ప్రతి మనిషికి మాతృ స్థానంలో మహిళ ఉంటుందన్నారు. అలాగే సమాజంలో ప్రతి రంగంలోనూ మహిళలు రాణిస్తున్నారన్నారు. ప్రధానంగా కడప రిమ్స్ లో వైద్య రంగంలో వైద్యులుగా, అధికారులుగా, వైద్య సిబ్బంది గా విధులను నిర్వహిస్తూ ప్రజలకు సేవ చేస్తున్నారన్నారు. కడప రిమ్స్ అభివృద్ధి బాటలో నడిపించేందుకు మహిళా అధికారులు వారి వంతు కృషి చేస్తున్నారన్నారు. అడిషనల్ డీఎంఈ, జి.ఎం.సి ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ సురేఖ మాట్లాడుతూ మహిళలు అనేక విజయాలు సాధిస్తున్నారన్నారు. కడపలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో వైద్య విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినులే ఎక్కువ మంది ఉన్నారన్నారు. ఈ ఏడాది హెల్త్ యూనివర్సిటీ స్థాయిలో కడప రిమ్స్ జనరల్ మెడిసిన్ పీజీ వైద్య విద్యార్థిని డాక్టర్ విరాజిత టాపర్ గా నిలిచి ప్రత్యేక స్థానాన్ని అందుకున్నారన్నారు. భవిష్యత్తులో కూడా వైద్య విద్యార్థులు, పీజీ విద్యార్థులు తమ వంతుగా కృషి చేయాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం ముందస్తు వేడుకల సందర్భంగా కేక్ను కట్ చేశారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ సురేఖను, హెచ్ఓడీ లను, పీజీ వైద్య విద్యార్థిని డాక్టర్ విరాజిత ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిజిహెచ్ సూపరింటెంట్ డాక్టర్ జివి. రమాదేవి, సి ఎస్ ఆర్ ఎమ్ ఓ డాక్టర్ ఎస్ .ఆర్ .రాజేశ్వరి,గైనకాలజీ విభాగాధిపతి డాక్టర్ లక్ష్మీ సుశీల, మైక్రోబయాలజీ హెచ్ ఓ డి డాక్టర్ నాగశ్రీలత, డాక్టర్ రజిని, వైద్యులు, వైద్య సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

సమగ్ర యాజమాన్య పద్ధతులతో

మిరపలో అధిక దిగుబడులు

విశాలాంధ్ర - కడప కలెక్టరేట్ : సమగ్ర యాజమాన్య పద్ధతుల ద్వారా మిరపలో అధిక దిగుబడులు సాధించవచ్చునని కృషి విజ్ఞాన కేంద్రం ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్ మానస తెలిపారు, శుక్రవారం నాడు చింతకొమ్మదిన్నె మండలంలోని ఇప్పపెంట గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రం ఊటుకూరు వారు "మిరపలో సమగ్ర సస్యరక్షణ" అను అంశంపై రైతు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఉద్యాన శాస్త్రవేత్త డాక్టరు ఎస్ మానస మాట్లాడుతూ సమగ్ర యాజమాన్య పద్ధతుల ద్వారానే మిరపలో చీడపీడలను సమర్థవంతంగా నియంత్రించవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారిణి జ్యోతిర్మయి, మండల వ్యవసాయ అధికారి ఈశ్వర్ రెడ్డి మరియు ఆర్‌బికే సిబ్బంది పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ సిఎం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉమ్మడి జిల్లా కో ఆప్షన్ సభ్యులు వైఎస్ అన్వర్ భాష మనవడు, ఎంపిటిసి రౌఫ్ కుమారుడు ఫర్దిన్ అహ్మద్,తస్మియా నూతన వధూవరులను శుక్రవారం బెంగళూరు విమానాశ్రయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి పులివెందుల శాసనసభ్యులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి నూతన వధూవరులు జీవిత కాలం సుఖసంతోషాలతో జీవించాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు.నూతన వధూవరులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేసి నిజాయితీ చాటుకున్నారు.

కార్యకర్తలకు అందుబాటులో ఛైర్మన్ కెకె

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు నాయకులకు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఖాది గ్రామీణ పరిశ్రమల శాఖ ఛైర్మన్ కస్తూరి కోటేశ్వరచౌదరి (కెకె) పేర్కొన్నారు. టిడిపి రాష్ట్ర అధిష్టానం అదేశాల మేరకు రాఘవరాజుపురం గ్రామపంచాయతీలోని తెలుగుదేశంపార్టీ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం ఉదయం 10 గంటల నుండి నియోజకవర్గంలోని పార్టీ కార్యకర్తల నుండి వివిధ సమస్యలను సావధానంగా విని వారి నుంచి ఫిర్యాదులను, బయోడేటా ను స్వీకరించి పరిశీలించి తగిన విధంగా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఛైర్మన్ కెకె మాట్లాడుతూ ప్రతి సమస్యను మరియు ప్రజల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్ ను ప్రభుత్వం సీరియస్‌గా పరిశీలిస్తుందన్నారు.గత ప్రభుత్వ పాలనలో విధ్వంసమైన వ్యవస్థలను గాడిలో పెట్టేందుకు శాయశక్తులా కష్టపడుతున్నామన్నారు.సమిష్టి కృషి, వేగవంతమైన పనితీరుతో సత్వర ఫలితాలు సాధిస్తామన్నారు.కూటమి ప్రభుత్వం సమన్వయంతో పని చేసి ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామన్నారు.గత వైసిపి ప్రభుత్వ నిర్ణయాలన్నింటినీ గుడ్డిగా వ్యతిరేకించడం తమ ప్రభుత్వ అభిమతం కాదని,తమ దృష్టికి వచ్చిన సమస్యలను పూర్తిగా అధ్యనం చేసి స్టేక్ హెూల్డర్లతో సుధీర్ఘంగా చర్చించిన తర్వాత ఏకాభిప్రాయంతో మాత్రమే కీలకాంశాలపై తుది నిర్ణయం తీసుకుంటామన్నారు.ఇక నుంచి నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు నాయకులకు అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు చప్పిడి రమేష్ బాబు, బుంగటావుల రాజశేఖర్, మల్లెం హెమంత్ కుమార్, కెకె అనుచర వర్గం తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రైతుల సంక్షేమానికి ప్రభుత్వం విశేష కృషి

విశాలాంధ్ర-రాయచోటి రూరల్ : రైతుల సంక్షేమానికి ప్రభుత్వం విశేష కృషి చేస్తోందని రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి రాయచోటి, మార్కెట్ యార్డ్ నందు కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంనాఫెడ్ వారి అధ్వర్యంలో ఏపి మార్కెఫెడ్ జిల్లాలో కంది పండించి ఈ క్రాప్ నమోదు చేసుకున్న రైతుల నుండి ప్రభుత్వం మద్దతు ధరపై ఒక క్వింటాల్ 7,550/- రూపాయలకు కందులు కొనుగోలు చేయటుకు అనుమతించిందన్నారు. ఈక్రాప్ నమోదు చేసుకున్నరైతుల నుండి మాత్రమే కందులు కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు.

సోలార్ పీవీ ఇన్స్టాల్లర్ శిక్షణకు ధరఖాస్తులకు ఆహ్వానం

విశాలాంధ్ర-పులివెందుల: నూతన మరియు పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖ ఆధ్వర్యం లో నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సోలార్ ఎనర్జీ సహకారంతో పులివెందుల నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ వారు రాష్ట్రంలలోని నిరుద్యోగ యువతకు సోలార్ ఎనర్జీ నందు "సోలార్ పీవీ ఇంస్టాలర్- సూర్యమిత్ర" వృత్తి విద్యా కోర్సు నందు ఉచిత శిక్షణ అందివ్వనున్నట్లు నాక్ అసిస్టెంటు డైరెక్టరు రాకేష్ తెలిపారు. ఐటిఐ, డిప్లొమా, బిటెక్ పాసైన అభ్యర్థులకు నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ సంస్థ నందు ఎంపిక ప్రక్రియ జరుగుతుందన్నారు.కావున ఆసక్తి కల అభ్యర్థులు మార్చ్ 10 వ తేదీ లోపు హాజరు కావాల్సి ఉందన్నారు. సుమారు 90 రోజులపాటు శిక్షణ సమయంలో ఉచిత వసతి, భోజనం కల్పిస్తారన్నారు. శిక్షణ అనంతరం కేంద్ర ప్రభుత్వం సర్టిఫికెట్ లను అందజేస్తామన్నారు. సోలార్ విద్యుత్ రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని వెల్లడించారు. మరిన్ని వివరాలకు 99851 42155 , 9032382762 నంబర్ల పై సంప్రదించాలని ఆయన కోరారు.

ఎమ్మెల్యేని విమర్శ చేసే స్థాయి నీకు లేదు
వైసీపీ కన్వీనర్ రామస్వామి రెడ్డి

విశాలాంధ్ర - సుండుపల్లె : రాజంపేట శాసనసభ్యులు ఆకేపాటి అమర్నాథ్ రెడ్డిని విమర్శ చేసే స్థాయి మేడా విజయ్ శేఖర్ రెడ్డికి లేదని వైసీపీ మండల కన్వీనర్ రామస్వామి రెడ్డి పేర్కొన్నారు, శుక్రవారం వైసీపీ కార్యాలయంలో పాత్రికేయల సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లా రైతు విభాగం వైసీపీ అధ్యక్షులు ఆరం రెడ్డి, మాట్లాడుతూ రాజంపేట శాసన సభ్యులు ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి,ఎంపీ మిథున్ రెడ్డి,పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డి,జగన్ మోహన్ రెడ్డిలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ మేడా బాబు తన గతాన్ని మర్చిపోయినట్టు ఉన్నాడని సుండుపల్లి మండలంలో ఎన్ని అక్రమాలకు పాల్పడిన నువ్వు విమర్శిస్తావని అన్నారు.మండలన్ని పూర్తిగా సర్వనాశనం చేసి పతీత మాటలు మాట్లాడుతున్నాడని ఇంకోసారి ఇలాంటి దిగజారుడు రాజకీయాలు చేస్తే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు. రాష్ట్రం మొత్తం కూటమి అభ్యర్థులు గెలిచిన రాజంపేటలో గెలిచిన చరిత్ర అమర్నాథ్ రెడ్డి దని అలాగే ఎంపీ మిథున్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి,సురేష్ బాబు, లను విమర్శలు చెయ్యడం మానుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ రహిమాన్ ఖాన్,కో ఆప్షన్ ఖలీం బాషా,యువ నాయకుడు మజహార్ ,ఎంపిటిసి నాగేశ్వరావు,రాజులు పాల్గొన్నారు.

లోకాసమస్త హ్యూమన్ రైట్స్ ఆధ్వర్యంలో
ముందస్తు ప్రపంచ మహిళా దినోత్సవ కార్యక్రమం

విశాలాంధ్ర - జమ్మలమడుగు : జమ్మలమడుగు నియోజకవర్గము మోరగుడి జడ్పీహెచ్ఎస్ స్కూల్‌లో లోకాసమస్త హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇంటర్నేషనల్ లిబరేషన్ సంస్థ ఫౌండర్,నేషనల్ చైర్మన్ జి.పి. నరసింహులు ఆదేశాల మేరకు ముందస్తు మహిళా దినోత్సవ వేడుక నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపిడిఓ సయ్యద్ మున్నిసా మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని, సమాజంలో వారికి ఎదురయ్యే సమస్యలను ధైర్యంగా ఎదుర్కొనే విధంగా ఉండాలన్నారు. రాజ్యాంగబద్ధంగా మహిళలు ఎన్నో హక్కులు కలిగి ఉన్నారని, మహిళా సాధికారత దిశగా ముందుకెళ్లాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఎం.శివశంకర్ ప్రసాద్ మరియు వారి ఉపాధ్యాయ ఉపాధ్యాయని బృందం,లోకాసమస్త హ్యూమన్ రైట్స్ కడప జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ కె.వెంకటేశ్వర్లు,జమ్మలమడుగు పట్టణ చైర్మన్ బి.నరసింహులు, వర్కింగ్ చైర్మన్ ఆర్.సుధాకర్,జనరల్ సెక్రటరీ సి.ఉపేంద్ర,మైలవరం మండలం వైస్ చైర్మన్ ఎం. రవికుమార్,సెక్రటరీ పి. పాములేటి తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలను పరామర్శించిన మాజీ మంత్రి డిఎల్

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : మండలంలోని కార్యకర్తలను బ్రహ్మంగారిమఠం మండల నాయకులు యపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి వియ్యంకుడు రామ లక్ష్మణ్ రెడ్డిని రాష్ట్ర మాజీ మంత్రి డిఎల్ రవీంద్రారెడ్డి పరామర్శించారు. రామ లక్ష్మణ్ రెడ్డి అనారోగ్యం ఇబ్బందిగా ఉండడంతో ఆయన ఇటీవల హాస్పిటల్ కి వెళ్లి తిరిగి శ్రీనివాసులురెడ్డి నివాసంలో వియ్యంకుడు మామను పరామర్శించి ఆయన ఆరోగ్యం పట్ల అడిగి తెలుసుకుని ఆయనకు ధైర్యం కల్పించారు. అనంతరం పలుగురాళ్లపల్లె పంచాయతీ పరిధిలో ఉన్న భాకరాపేట భగవాన్నారాయణ స్వామిని దర్శించుకుని అర్చకుడు శర్మను ఆయన ప్రత్యేక స్వాగతం పలికి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం అర్చకుడు జ్యోతిష్కుడు రామసుబ్బాశర్మ నివాసంలో వారి కుటుంబ సభ్యులనుకలిసి ముచ్చటించారు. వీరి వెంట ముడమాల పోలిరెడ్డి, భాస్కర్ రెడ్డి, శ్రీరాములు, పురుషోత్తం రెడ్డి, చలపతి, తదితరులు పాల్గొన్నారు.

బేసిక్ ప్రైమరీలను కాపాడుకోవడానికి ఉద్యమిస్తాం
ఎస్టీయు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : అసంబద్ధంగా తరగతుల విలీనాన్ని చేస్తూ బేసిక్ ప్రైమరీ పాఠశాలలను రద్దు చేయాలని చూస్తే ఉద్యమిస్తామని యస్.టి.యు కడప జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఇలియాస్ భాషా నర్రెడ్డి సంగమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం వారు కడప కేంద్రంగా విలేకరులతో మాట్లాడుతూ 117 జీవో రద్దు పేరుతో పాఠశాలల పునర్విజన ప్రక్రియ లో భాగంగా మోడల్ ప్రైమరీ పాఠశాలలను ఏర్పరుస్తున్నామని చెబుతూ బేసిక్ ప్రైమరీ పాఠశాలలలోని మూడు నాలుగు ఐదు తరగతుల విద్యార్థులను ఐదు కిలోమీటర్ల పరిధిలోని మోడల్ ప్రైమరీలకు విలీనం చేస్తూ మండల స్థాయి అధికారులు నివేదికలు సిద్ధం చేస్తున్నారని ఈ క్రమంలో బేసిక్ ప్రైమరీ పాఠశాలల తల్లిదండ్రుల అభిప్రాయాలను ఎస్ఎంసి కమిటీ సభ్యుల తీర్మానాన్ని కానీ పరిగణలోకి తీసుకోకపోవడం తగదని అలాగే మూడో తరగతి విద్యార్థి తన గ్రామంలో ఉన్న బడిని కాదని ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న మరొక ప్రాథమిక పాఠశాలకు ఎలా వెళ్లగలరని గ్రామీణ ప్రాంతాల్లో రవాణా సౌకర్యాలు కూడా సక్రమంగా ఉండవని పది సంవత్సరాలలోపు బాలికలు నాలుగైదు కిలోమీటర్ల దూరంలో ఉన్న మరొక ప్రాథమిక పాఠశాలకు వెళ్లి సురక్షితంగా ఎలా ఇంటికి రాగలుగుతారని ఉన్నతాధికారులు ఆలోచించాలని ఎస్టియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కోరారు. 117 జీవన రద్దు ద్వారా గత ప్రభుత్వంలో జరిగిన విలీనాన్ని రద్దు చేయాలని తద్వారా ఊరి బడిని కాపాడాలని ఆనాడు సంఘాలన్నీ డిమాండ్ చేశాయన్నారు. ఐదు కిలోమీటర్ల పరిధిలో కేవలం ఒక మోడల్ ప్రైమరీ పాఠశాల ఉండేలాగా తక్కిన పాఠశాలలన్నీ కేవలం ఒకటి రెండు తరగతులు కలిగిన ఫౌండేషన్ స్కూల్స్‌గా మిగిలిపోయేలా అధికారులు తొందరపడుతున్నారని ఈ విధానం ప్రాథమిక విద్యావ్యవస్థకు పెను ప్రమాదమని తక్షణం గ్రామాలలో బేసిక్ ప్రైమరీ పాఠశాలలను కాపాడుకోవడానికి ఉపాధ్యాయులు తల్లిదండ్రులు చైతన్యం తీసుకురావాలని ప్రజా సంఘాలు రాజకీయ పక్షాలు కూడా దీనిపై ఆలోచించాలని ఈ సందర్భంగా ఎస్టియు నాయకులు కోరుతూ విలీన ప్రక్రియను ఆపకపోతే ఉద్యమిస్తామని స్పష్టం చేశారు.

మహిళలు అన్నిరంగాలలో రాణించాలి:ఎంపీడీఓ

విశాలాంధ్ర -ముద్దనూరు : మహిళలు అన్నిరంగాల్లో రాణించాలని ఎంపీడీఓ ముకుందరెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగులకు ఆటల పోటీలు నిర్వహించి, గెలిచినా విజేతలకు బహుమతులు ప్రధానం చేశామని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయిలో ఉత్తమ మహిళా ఉద్యోగినిగా నామినేట్ అయిన పరిపాలన అధికారి పరిపూర్ణ అరుంధతిని ఎంపీడీవో అలవలపాటి ముకుంద రెడ్డి, సిబ్బంది అభినందించారు. రేపు కడపలో జరిగే కార్యక్రమంలో జిల్లా అధికారుల చేతులమీదుగా ప్రశంసా పత్రం అందుకోనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబార్డినేట్స్ సుబ్బమ్మ, రంగనాయకమ్మ, లక్ష్మి, కుమారి ,కో ఆర్డినేటర్ కరిమున్నీసా బేగం పాల్గొన్నారు.

పశువులకు గాలి కుంటు టీకాలు వేయించాలి

విశాలాంధ్ర -ముద్దనూరు : పాడి రైతులు ఆవులకు, గేదెలకు కచ్చితంగా గాలి కుంటు టీకాలు వేపించాలని డాక్టర్ వాసా శ్రీనివాస అన్నారు. మండలంలోని కొత్తపల్లె గ్రామంలో ఆవులకు, గేదెలకు గాలి కుంటు టీకాలు వేశామని, పెయ్యి దూడలకు బ్రూసెల్లా టీకాలు వేయడము జరిగిందని కావున ప్రతి పాడి రైతులు వారి ఆవులకు, గేదెలకు కచ్చితంగా గాలి కుంటు టీకాలు వేపించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అనిమల్ హస్బెండ్రి అసిస్టెంట్స్ లావణ్య, శశి రేఖ, అటెండర్ వీరేంద్ర పాల్గొన్నారు.

పన్నులు చెల్లించాలి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం నందు ఇంజనీరింగ్ విభాగం మాస్టర్‌ను మున్సిపల్ కమీషనర్ వి.మల్లికార్జున పరిశీలించారు. ఈ సంధర్భంగా ఇంటి పన్ను, నీటి పన్ను వసూళ్ల చేయుటకు ఫిట్టర్స్‌లకు తగు సూచనలు అందించారు. నీటి పన్ను వసూలుకు సంబంధించి క్షేత్రస్థాయిలో పరిశీటించి అక్రమ కుళాయి కనెక్షన్లు గమనించి వాటిని క్రమబద్ధించుకోవాలని తెలిపాలని సంబంధించిన ఇంజనీరింగ్ విభాగం అధికారులకు ఆదేశించారు. అలాగే పాత బకాయిలను వసూలు చేయవలసిందిగా ఆదేశించారు. పన్నులు కట్టని ఎడల కుళాయి కనెక్షన్ తొలగించవలసిందిగా సిబ్బందిని ఆదేశించారు.

మహిళా దినోత్సవం సంధర్భంగా ర్యాలీ

విశాలాంధ్ర- ప్రొద్దుటూరు: పట్టణంలోని స్థానిక శ్రీకృష్ణ గీతాశ్రమం నందు గల శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల మరియు వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విధ్యార్థినిలు ప్రొద్దుటూరు పోలీస్ శాఖ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ గీతాశ్రమం నుండి టీబీ రోడ్డు మీదుగా శివాలయం సర్కిల్ వరకు నిర్వహించారు. మహిళా సాధికారక వారోత్సవాల్లో భాగంగా పట్టణంలోని కళాశాలల విధ్యార్థినులతో ర్యాలీగా వచ్చి మహిళా ఐక్యతను గుర్తు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్కృతి స్వచ్ఛంద సేవాసంస్థ ఒంటేరు శ్రీనివాసులు రెడ్డి, డాక్టర్ వరుణ్‌కుమార్ రెడ్డి, శూలం లక్ష్మిదేవి, మహిళా కానిస్టేబుల్లు, వెంకటేశ్వర డిగ్రీ కాలేజ్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పి.గౌరీశంకర్, మౌనయ్య, ఎన్సీసీ ఇన్స్పెక్టర్ దావీదు, విమల, హేమలత పాల్గొన్నారు.

నేడు అన్నదానం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని స్థానిక మైదుకూరు రోడ్డులోని అన్వర్ హాల్ దగ్గర మధ్యాహ్నం 12:30 గంటలకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు శ్రీ కృష్ణాలయ చైర్మెన్, తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు చల్లా రాజగోపాల్ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఇఫ్తార్ విందులో వైఎస్ఆర్సిపి నాయకులు

విశాలాంధ్ర- పులివెందుల : పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఉపవాస దీక్షలో వున్న ముస్లిం సోదరులకు నగరిగుట్టలోని అక్సా మసీదులో శుక్రవారం నాడు ఇఫ్తార్ విందు జరిపారు. ఈఇఫ్తార్ విందుకు వైయస్సార్ సిపి నాయకులు పాల్గొన్నారు. వైఎస్ఆర్సిపి రాష్ట్ర నూర్ భాషా సంఘం అధ్యక్షులు ఓతూర్ రసూల్ మరియు జిల్లా వైసీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ నూరుల్లా పాల్గొని మసీదుకు సంబంధించిన సమస్యలను అక్కడ ఉన్న ముస్లిం సోదరులతో చర్చించారు. మసీదుకు సంబంధించిన సమస్యలను వెంటనే మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం దిశగా తీసుకు వెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో చిన్న మస్తాను పెద్ద మస్తాను రఫీ అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు..

నేడు సాధారణ మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-రాయచోటి: రాయచోటి పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఉదయం 10 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వెంకటేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు పల్లపు రాజమ్మ అధ్యక్షన ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశానికి ఎంపీటీసీలు, సర్పంచులు, కోఆప్షన్ సభ్యులు, మండల స్థాయి అధికారులు, ఆయా శాఖల అధికారులు సమగ్ర నివేదికలను గ్రామపంచాయతీ కార్యదర్శులు తీసుకొని తప్పక హాజరుకావాలని తెలిపారు.

సస్టైనబుల్ ఫ్యూచర్ అంశంపై సెమినార్

విశాలాంధ్ర-వేంపల్లి: వేంపల్లి మండలం ఇడుపులపాయ ట్రిపుల్ఐటీ కళశాలలో సస్టైనబల్ ఫూచర్ అను అంశంపై జాతీయస్థాయిలో సెమినార్ నిర్వహించాడు. ముఖ్య అతిథి ప్రొఫెసర్ జి. భగవన్నారాయణ (మాజీ డైరెక్టర్ ఆర్ కె వ్యాలీ), డైరెక్టర్ ప్రొఫెసర్ ఎవిఎస్ఎస్ కుమార స్వామి గుప్తా, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ పి. రవి కుమార్, డీన్ ఆఫ్ అకడమిక్స్ శ్రీ డి. రమేష్ కైలాస దౌండ్కర్, కన్వీనర్లు శ్రీమతి ఎం. డిఎస్విజెపి కోటేశ్వరి, కెమికల్ ఇంజనీరింగ్ హెచ్ఓడి జి. సౌజన్య, ఫిజిక్స్ హెచ్ఓడి డాక్టర్ జి. కార్తీక్ కుమార్ రెడ్డి దీపం వెలిగించడంతో ఈ కార్యక్రమం ప్రారంభమైంది.డైరక్టర్ తన ప్రసంగంలో, స్థిరమైన శక్తి అభివృద్ధిలో హైడ్రోజన్ ఇంధన కణాలు పోషించే ముఖ్యమైన పాత్రను హైలైట్ చేశారు. ఈ రంగంలోని కంపెనీలు విద్యార్థులకు హైడ్రోజన్ ఇంధన సెల్ టెక్నాలజీలో ముందుకు సాగడానికి అమూల్యమైన అవకాశాలను అందిస్తాయని ఆయన నొక్కి చెప్పారు. అంతేకాకుండా, పునరుత్పాదక ఇంధన ఉత్పత్తులకు ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీలు పర్యావరణ ప్రభావాలను తగ్గించడంలో కీలకమైన చొరవగా పేర్కొనబడ్డాయి .

అంధత్వనివారణ మనందరి బాధ్యత:: డాక్టర్ సుభాషిణి

విశాలాంధ్ర-లింగాల: అంధత్వ నివారణ మనందరి బాధ్యతని డాక్టర్ సుభాషిణి అన్నారు. స్థానిక జిల్లాపరిషత్ హైస్కూల్లో శుక్రవారం ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో కడప అంధత్వ నివారణ సంస్థ వైద్యాధికారి డాక్టర్ సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో, గతంలో స్క్రీనింగ్ శిబిరంలో గుర్తించిన దృష్టి దోషాలు గల విద్యార్థులకు కంటిఅద్దాలను ఆమె పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శివరాం, ప్రధానోపాధ్యాయులు గజ్జల సురేష్ రెడ్డి, దివ్యాంగుల ప్రత్యేకవిద్యాసహాయకులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, వైద్యఆరోగ్య సిబ్బంది కుసుమకుమారి, ఆసియాబేగం తదితరులు పాల్గొన్నారు

వీర గంగమ్మను సేవలో చమర్తి

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : ఒంటిమిట్ట మండలం మలకాటిపల్లి , సలాబాద్ గ్రామాల సమీపంలోని పవిత్ర వీర గంగమ్మ తిరుణాలో శుక్రవారం భక్తిభావంతో పూజా కార్యక్రమాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. తెలుగుదేశం పార్టీ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు అమ్మవారిని దర్శించుకున్నారు. ఉదయం నుంచే ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది. వేదమంత్రాల నాదం, మంగళవాయిద్యాల గోష్ఠితో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మికతతో నిండిపోయాయి. ఉదయం శుభముహూర్తంలో గణపతి పూజ, స్వస్తి వాచనం ద్వారా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. అనంతరం పంచామృత అభిషేకం తో అమ్మవారికి విశేష అర్చనలు నిర్వహించారు. ఆ తరువాత శ్రీ లక్ష్మీగణపతి హోమం, నవగ్రహ హోమం, రుద్రహోమం, అమ్మవారి హోమం, వాస్తు హోమం, లక్ష్మీనారాయణ హోమం లాంటి విశిష్ట యాగాలు అత్యంత భక్తిపూర్వకంగా సాగాయి. అమ్మవారి విగ్రహానికి ప్రత్యేక అలంకారం చేసి, మహానివేదన, దశవిధ హారతులు ఘనంగా కొనసాగాయి. భక్తులు నూతన వేషధారణలో అలంకరించిన అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులందరికీ తీర్థ ప్రసాద వితరణ చేయబడింది. అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజలు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు. ఆలయ నిర్వాహకులు భక్తుల సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని విశేష ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ నాయకులు బొబ్బిలి రాయుడు భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు గంగిరెడ్డి, బిజెపి మాజీ మండల శాఖ అధ్యక్షుడు బాలరాజు శివరాజు, హరినాథ్ రెడ్డి, శివారెడ్డి, రమణ, తిప్పన వెంకటసుబ్బారెడ్డి, కుమారి గంగిరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు ఉన్నారు.

సమాజంలో మహిళల పాత్ర కీలకం

రాజంపేట ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు -విజేతలుగా నిలిచిన బాలికలకు బహుమతులు ప్రధానం

విశాలాంధ్ర -రాజంపేట: సమాజంలో మహిళల పాత్ర కీలకమని మన్నూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కే.పరిమళ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని శుక్రవారం మన్నూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాజంపేట ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో బాల, బాలికలకు "కుటుంబం, సమాజం, దేశాభివృద్ధిలో మహిళల పాత్ర" అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు పరిమళ మాట్లాడుతూ మహిళలు ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాలలో పురుషులతో సమానంగా రాణిస్తున్నారని అన్నారు. విద్యా రంగంలోనూ ప్రతి ఏడాది బాలికలే ఉత్తీర్ణత శాతం ఎక్కువగా సాధిస్తున్నారని తెలిపారు. స్త్రీ ఒక తల్లిగా, భార్యగా, బిడ్డగా, చెల్లిగా, అక్కగా ఇలా అనేక రూపాలలో అనురాగము, ఆప్యాయతలను పంచుతుందని., ఆ భాగ్యం కేవలం స్త్రీలకు మాత్రమే దక్కిందని తెలిపారు. నాడు వంటింటికే పరిమితమైన మహిళలు నేడు అంతరిక్ష యానం వరకు వారి ఖ్యాతిని ఇనుమడింపజేసుకున్నారని వివరించారు. అలాంటి నారీ మణులను స్ఫూర్తిగా తీసుకొని బాలికలు అత్యున్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం వ్యాసరచన పోటీలలో విజేతలుగా నిలిచిన 9వ తరగతి విద్యార్థిని సుమియ ప్రథమ బహుమతి, యాషిత ద్వితీయ బహుమతి, 8వ తరగతి విద్యార్థిని జానకి తృతీయ బహుమతి మరియు సన, సుస్మిత, సబిహ సుభానా లు వరుసగా 4, 5, 6 స్థానాలలో బహుమతులు అందుకున్నారు. రాజంపేట ప్రెస్ క్లబ్ ప్రతినిధులు విద్యార్థినీలకు బహుమతులుగా స్కూల్ బ్యాగ్ లు, నోటు పుస్తకాలు, అట్టలు, పెన్నులు అందజేశారు. అలాగే వ్యాసరచన పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పెన్నులు అందజేసి వారిని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బచోటి భాస్కర్, ఉపాధ్యక్షులు సాంబశివ నాయుడు, ఓబులేసు, ప్రధాన కార్యదర్శి మందా శివయ్య, కోశాధికారి సునీల్, కార్యనిర్వాహక కార్యదర్శి మండ్ల శ్రీహరి, కళ్యాణ్, నరసింహ, రాయులు, వెంకట సుబ్బయ్య, దుర్గయ్య, పాఠశాల వైస్ ప్రిన్సిపల్ ఓబులేషు, ఉపాధ్యాయినీ-ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్టీసి ఔట్ సోర్సింగు ఉద్యోగులకు

ఉద్యోగ భద్రత కల్పించాలి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన ఆర్టీసి వి.సి ఎం.డి సి.హెచ్ ద్వారకా తిరుమలరావుని ఏ.పి.పి.టీ.డి (ఆర్టీసి) అవుట్సోర్సింగ్ అసోసియేషన్ వారు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసి నందు వివిధ విభాగాల్లో పనిచేస్తున్న 8000 మంది అవుట్ సోర్సింగ్ కార్మికుల సమస్యలను విన్నవిస్తూ, గతంలో ఇచ్చిన హామీలను గుర్తుచేశారు. ప్రధానంగా ఆర్టీసి నందు కాంట్రాక్టు వ్యవస్థ వలన రోజు రోజుకు కార్మికులు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారని, కాంట్రాక్ట్ మారే ప్రతిసారి కార్మికులను ఉద్యోగాల నుండి తొలగిస్తూ కొత్తవారిని తీసుకుం టామని బెదిరింపులు గురిచేస్తున్నారని,యాజమాన్యం నిర్ణయించిన జీతాలు రాష్ట్రమొత్తం మీద ఏ కార్మికుడి అందుకొని పరిస్థితులుపై అధ్యయనం చేస్తూ, కాంట్రాక్ట్ వ్యవస్థను సమూలంగా రద్దు చేసి ప్రతి కార్మికుడికి యాజమాన్యం ద్వారా జీతాలు అందే విధంగా చూడాలని , మొదలగు సమస్యల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఔట్ సోర్సింగు ఉద్యోగుల సమస్యలకు సంబందించిన మెమోరాండాన్ని ఔట్ సోర్సింగు ఉద్యోగుల అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షులు తంగుడు ముత్యాలరావు, ప్రధానకార్యదర్శి కుమార్ నాయక్ ఆద్వర్యంలో ఎం.డికి అందజేసారు. ఈ సందర్భంగా ఆర్టీసి ఎం.డి మాట్లాడుతూ ఔట్ సోర్సింగు ఉద్యోగులు సమస్యలు పరిశీలనలో వున్నందున, పరిష్కారం కొరకు ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లడమే కాకుండా సంస్థ పరంగా ఎంతవరకు సహాయపడగలమో అన్న విషయాలపై ప్రభుత్వ పెద్దలతో చర్చించి పరిష్కరించేందుకు తమ వంతు కృషిచేస్తామని హామిఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఏపిపిటిడి (ఆర్టీసి)ఎంప్లాయుస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పలిశెట్టి దామోదరరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవీ నరసయ్యతో ఔట్ సోర్సింగు రాష్ట్ర కమిటీ నాయకులు గజపతి (వైస్ ప్రెసిడెంట్),వి.బాజి (స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్), గంగాంజనేయులు (రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి),మధుసూద నరావు(రాష్ట్ర ప్రచార కార్యదర్శి) పాటు వివిధ జిల్లాలనుండి వచ్చిన జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు,సోమశేఖర్ రెడ్డి, గౌరిశంకర్,తదితర జిల్లాల నాయకులు పాల్గొన్నారు.

లయోలాలో ముందస్తు

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-పులివెందుల: స్థానిక లయోలా డిగ్రీ కళాశాలలో శుక్రవారం ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ జోజి రెడ్డి ఆహ్వాన మేరకు పులివెందుల పట్టణ చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్టు ఆఫీసర్ శ్రీలత ముఖ్య అతిథిగా విచ్చేసి అంతర్జాతీయ మహిళా దినోత్సవ గొప్పతనం గురించి వివరించారు. పూర్వకాలంతో పోలిస్తే ప్రస్తుత వర్తమాన కాలంలో మహిళలకు చాలా అవకాశాలు ఉన్నాయని అన్ని రంగాలలోనూ మహిళలకు అత్యధిక ప్రాధాన్యత ఏర్పడుతోందని వెల్లడించారు. ప్రస్తుతం చాలామంది మహిళలు లోకో పైలట్ గా, ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ ,సివిల్ సర్వీస్, ఇతర శాఖలలో చాలామంది స్థిరపడి ఉన్నారని అలాంటి వారిని ఆదర్శంగా తీసుకొని మనము కూడా ముందడుగు వేసి మన సత్తాను ప్రపంచానికి చాటి చూపాలని ఆమె పిలుపునిచ్చారు. మహిళలకు ఉన్న ప్రత్యేక హక్కులను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ చిన్నప్ప, ఉమెన్ సెల్ ,యన్.యస్.యస్ కో.ఆర్డినేటర్లు కళ్యాణి రెడ్డి, గంగాదేవి, ఇతర మహిళ ప్రొఫెసర్లు పాల్గొన్నారు.

15వ తేదీలోపు ఆస్తి పన్ను చెల్లించండి

బకాయిదారుల పేర్లు బహిర్గతం చేస్తాం: కమీషనర్

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఎర్రగుంట్ల నగర పంచాయతీ పరిధిలో దీర్ఘకాలిక మొండి బకాయిల వసూళ్లకై మున్సిపల్ యంత్రాంగం సిద్ధమైంది. ఈ మేరకు శు క్రవారం కమీషనర్ శేషఫణి అధికారులు, సిబ్బందితో సమావేశమై దిశానిర్దేశం చేశారు. ఈ నెల 15వ తేదీలోపు బకాయిదారులు తమ ఆస్తి పన్ను చెల్లించాలని లేనిచో 16వ తేదీ నుండి నోటీసులు జారీ చేయడంతో పాటు ఆస్తులను సీజ్‌చేస్తామని ఆయన హెచ్చరించారు. మొండిబకాయిదారుల కుళాయి కనెక్షన్లు తొలగించాలని సిబ్బందిని ఆదేశించారు. ఇప్పటికే అనేక దఫాలు వసూళ్లకు ప్రయత్నించినప్పటికీ స్పందించలేదని ఆయన గుర్తుచేశారు. ఇప్పటికీ స్పందించపోతే మొండి బకాయిదారుల పేర్లను బహిరంగ ప్రదేశాల్లో బ్యానర్ల ద్వారా బహిర్గతం చేస్తామని ఆయన హెచ్చరించారు. సదరు యంత్రాంగం బృందాలుగా ఏర్పడి వసూళ్లకు ప్రయత్నించాలని సూచించారు. ఈ నెలలో సెలవు రోజుల్లో కూడా క్యాష్ కౌంటర్లు పనిచేస్తాయని కార్యాలయంలో కూడా కౌంటర్ యధావిధిగా ఉంటుందని వివరించారు. ఆన్‌లైన్‌లో కూడా తమ పన్ను బకాయిలను చెల్లించడంతో పాటు చెక్కులు, డీడీల ద్వారా కూడా చెల్లించవచ్చునని కమీషనర్ శేషఫణి వివరించారు.

రైతుల సంక్షేమానికి ప్రభుత్వం విశేష కృషి

- కందుల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటి: రైతుల సంక్షేమానికి ప్రభుత్వం విశేష కృషి చేస్తోందని రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం రాయచోటి యార్డ్ నందు కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నాఫెడ్ వారి అధ్వర్యంలో ఏపి మార్కెఫెడ్ జిల్లాలో కంది పండించి ఈ క్రాప్ నమోదు చేసుకున్న రైతుల నుండి ప్రభుత్వం మద్దతు ధరపై ఒక క్వింటాల్ 7,550/-రూపాయలకు కందులు కొనుగోలు చేయటుకు అనుమతించిం దన్నారు. జిల్లాలో కంది పండించిన రైతులందరూ 7వ తేదీ నుండి రాయచోటి, లక్కిరెడ్డిపల్లె, నిమ్మనపల్లె, ములకలచెరువు కేంద్రాలలో కందుల కొనుగోలు ప్రక్రియను ప్రారంభించడం జరిగిందన్నారు. రైతులు కందులలో తేమశాతం 12% లోపల ఉండేలా చూడాలన్నారు. ఈ అవకాశాన్ని కంది పంట వేసిన రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 9052567983ని సంప్రదించ వచ్చునన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : పట్టణ పరిధిలోని పలు ప్రాంతాల్లో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ఏపీఎస్పీడీసీఎల్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ప్రియదర్శన్‌రెడ్డి తెలిపారు. ఉదయం 8.30 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు స్థానిక ముద్దనూరు రోడ్డు, కడప రోడ్డు, వేంపల్లె రోడ్డు, రాణివనం, వినాయకనగర్, సుందరయ్య నగర్, ప్రొద్దుటూరు రోడ్డు, ఎస్టేట్ ప్రాంతాల్లో ఆ సమయంలో విద్యుత్ నిలుపుదల చేస్తున్నట్లు ఆయన వివరించారు.ఈ సమయంలో విద్యుత్ లైన్లలో మరమ్మత్తు పనులు చేపట్టడం జరుగుతుందని వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

వైసీపీ నాయకులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర- రామాపురం : మండలంలోని హసనాపురం గ్రామంలో శుక్రవారం పలువురు వైఎస్ఆర్ సిపి నాయకులు, కార్యకర్తలను వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి పరామర్శించారు. శుక్రవారం గొల్లపల్లెలో పప్పిరెడ్డి ఈశ్వర్ రెడ్డి ఇటీవల ప్రమాదానికి గురై కాలుకు శస్త్ర చికిత్స చేయించుకుని ఇంటివద్ద విశ్రాంతి పొందుచున్నారు. ఈశ్వర్ రెడ్డి నివాసానికి శ్రీకాంత్ రెడ్డి వెళ్లి ఆరోగ్య పరిస్థితులనడిగి తెలుసుకున్నారు.అలాగే పప్పిరెడ్డి రామిరెడ్డి సతీమణి మోకాలు కీలు మార్పిడి చేయించుకున్న ఈమెను శ్రీకాంత్ రెడ్డి పరామర్శించారు. మెడకు శస్త్ర చికిత్స చేయించుకున్న పప్పిరెడ్డి నాగభూషన్ రెడ్డిని శ్రీకాంత్ రెడ్డి పరామర్శించి ఆరోగ్య పరిస్థితులనడిగి తెలుసుకున్నారు.హసనాపురానకు చెందిన మాజీ డీలర్ మహబూబ్ బాష సోదరుడు ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై వేలూరులో చికిత్సపొంది, ఇంటివద్ద విశ్రాంతి పొందుచున్నారు. వీరిని శ్రీకాంత్ రెడ్డి పరామర్శించారు. హసనాపురం గ్రామ రైతులు,ప్రజలతో శ్రీకాంత్ రెడ్డి మమేక మయ్యారు. వర్షాలు లేక కరువు పరిస్థితులు ఏర్పడ్డాయని,బోర్లలో నీళ్లు రాక పంటలు దెబ్బతింటున్నాయని రైతులు శ్రీకాంత్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు.వ్యవసాయ,కూలీ పనులు తగ్గాయని,ఈ ప్రభుత్వంలో రైతు భరోసా పెట్టుబడి నిధులు అందక రైతులము చాలా ఇబ్బందులు పడుచున్నామంటూ శ్రీకాంత్ రెడ్డి ఎదుట రైతన్నలు, ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆంజనేయులు, మాజీ సర్పంచ్‌లు రాజారెడ్డి, రిటైర్డ్ లెక్చరర్ ఈశ్వర్ రెడ్డి, వైసీపీ నాయకులు చలమారెడ్డి, కొవ్వూరి ఈశ్వర్ రెడ్డి, పప్పిరెడ్డి అమరనాధరెడ్డి, వసంత ఆంజనేయ రెడ్డి, సోమశేఖర్ రెడ్డి, రవీంద్ర రెడ్డి, ప్రకాష్ రెడ్డి, ఆరీఫుల్లా, అల్లా బక్ష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలోని 3, 4, 5 తరగతుల విలీనాన్ని ఆపాలి

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : సంస్కరణల పేరుతో పెద్దకొత్తపల్లి ప్రాథమిక పాఠశాలలలోని 3,4,5 తరగతులను ఒంటి మిట్ట మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో విలీ నాన్ని ఆపాలని, ప్రాథమిక పాఠశాలగానే ఉంచాలని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పెద్దకొత్తపల్లి పాఠశాల యాజమాన్య కమిటీ ఛైర్మన్ మద్దిరాల రమాదేవి, ఇతర సభ్యులు మరియు తల్లిదండ్రులు కోరారు. ఈ మేరకు పాఠశాలలో జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. పేదలు, చిన్నపిల్లలను అంతదూరం పంపేటపుడు రహదారులలో వాహనాల వేగం, రద్దీ దృష్ట్యా పిల్లలకు ప్రమాదకరమనీ, అంతదూరం పంపలేక కొందరు పిల్లలు బడి మానివేసే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. కావున 3,4,5 తరగతుల విలీన ప్రతిపాదన విరమించుకోవాలనీ కోరారు. సమావేశంలో పాఠశాల యాజమాన్యకమిటీ సభ్యులు, తల్లిదండ్రులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు. తీర్మాన ప్రతిని మండల విద్యాశాఖ అధికారికి అందజేస్తామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేంద్రప్రసాద్, ఉపాధ్యాయుడు హరినాద్ రెడ్డి తెలిపారు.

పేదల పాలిట పెన్నిధి సీఎం సహాయ నిధి: బిటెక్ రవి

విశాలాంధ్ర-పులివెందుల: పేదల పాలిట పెన్నిధి ముఖ్యమంత్రి సహాయ నిధి అని పులివెందుల అసెంబ్లీ టిడిపి ఇన్‌చార్జి బిటెక్‌రవి పేర్కొన్నారు. నియోజకవర్గంలో పలువురికి మంజూరైన ముఖ్య మంత్రి సహాయనిధి చెక్కులను శుక్రవారం ఆయన స్థానిక టిడిపి కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ గతంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ విషయంలో చాలా అలసత్వం ఉండేదన్నారు. కానీ కష్ట కాలంలో కూడా ముఖ్యమంత్రి సీఎం చంద్రబాబు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల విషయంలో ఆలస్యం కాకుండా చర్యలు తీసుకుంటున్నారన్నారు. ఎవరైనా బాధితులు వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకోవచ్చునని ఈ సందర్భంగా బీటెక్ రవి సూచించారు.

లబ్ధిదారుల వివరాలు.

ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన లబ్దిదారుల వివరలిలావున్నాయి. రాధ (రావులకొలను) రూ. 43,565లు, రామగంగి రెడ్డి (వేంపల్లి) రూ3,50,000లు, షికినా బేగం (పులివెందుల) రూ.3,75000లు, మహబూబ్ బాష (సింహాద్రిపురం) రూ.1,34,077/లు, .విష్ణు ప్రియ (పెర్నపాడు) రూ.80,032లు, .అంకమ్మ,(నల్లపురెడ్డిపల్లె)రూ. 3,54,253లు, భరత్ యాదవ్ (పెద్దజుటూరు)రూ30,000లు, శంకర (గురజాల) రూ 51,310లు వెంకట శివ(వేంపల్లె) రూ 40,000లు, మల్లమ్మ (ముత్తుకూరు) రూ. 25,000లు లక్ష్మీదేవి (సింహాద్రిపురం) రూ 40,000లు, మహేశ్వర్ రెడ్డి (సింహాద్రిపురం)రూ 40,000లు, హుస్సేన్ పీరా. (విరన్నగట్టు పల్లె)రూ.80,695లు అభిషేక్ రెడ్డి (వెలిదండ్ల) రూ49,622లు మొత్తం 14మంది లబ్దిదారులకు గాను రూ 18,34,554లు సంబంధించిన చెక్కులను బీటెక్ రవి చేతులమీదుగా పంపిణీ చేశారు.

సృష్టికి మూలం స్త్రీ

జయంతి కలం నుండి జాలువారిన మరో కవిత

నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : నేటి శనివారం జరుగనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక పోలీసుస్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న రచయిత్రి జయంతి కలం నుండి మరో కవిత జాలువారింది. సృష్టికి మూలం స్త్రీయేనని, మగువ లేనిదే మగాడు లేడని, ఎంతటి అవతార పురుషుడైనా ఓ తల్లికి కొడుకే, ప్రతి మగాడి విజయం వెనుక ఒక ఆడది ఉంటుంది, సమాజంలో గృహిణిగా, ఉద్యోగినిగా అంతెందుకు ఆకాశంలో ఎగిరే విమానాన్ని సైతం నడుపుతున్న మహిళా శక్తి అపారమైనదని జయంతి తన కవితలో నొక్కి వొక్కాణించారు. పిల్లలకు జన్మనివ్వడం ద్వారా సృష్టిని కొనసాగిం చడంతో పాటు కుటుంబాన్ని వృద్ధిలోకి తెస్తుందని ఆమె గుర్తు చేశారు. తనకు తానే సాటి అని నిరూపించుకున్న మహిళలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలను జయంతి తెలిపారు.

మహిళా టీచర్లపై దాడి

విశాలాంధ్ర-వేంపల్లి: వేంపల్లి బాలికల ఉన్నత పాఠశాలలో మహిళా టీచర్లపై అదే పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు గురునాథరెడ్డి దాడిచేసినట్లు శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో బాధితులు ఫిర్యాదు చేశారు. గత కొంత కాలంగా గురునాథరెడ్డికి అదే పాఠశాలలో పనిచేస్తున్న కొంత మంది మహిళా ఉపాధ్యా యనిలతో మనస్పర్థలు ఉన్నాయి. ఈ క్రమంలో శుక్రవారం ఆ ఉపాధ్యాయుడు అసభ్య పదజాలంతో దూషించినట్లు సునితా, భవాని, అంజలీలు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సభ్యసమాజం తలదించుకునేలా తమను ఊహించని పదజాలాన్ని ఉపయోగించారని బాధిత ఉపాధ్యాయనిలు ఈ సందర్భంగా వెల్లడించారు. గురునాథరెడ్డిపై చర్యలు తీసుకోవా లని వారు డిమాండ్ చేశారు.

నేడు స్వామిత్రపై శిక్షణ

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : గ్రామాలలో కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న స్వామిత్రపై పోరుమామిళ్ల మండల కేంద్రంలోని స్త్రీశక్తి భవనంలో శనివారం ఒకరోజు శిక్షణ తరగతి నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఆర్.రమణారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణకు బద్వేల్ డివిజన్‌లోని 11 మండలాల పరిధిలోని పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, డీజిల్ అసిస్టెంట్లు హాజరవుతారని చెప్పారు.

మహిళలు అన్ని రంగాలలో రాణించాలి:ఎంపీడీఓ

విశాలాంధ్ర-పులివెందుల: మహిళలు అన్ని రంగాలల్లో రాణించాలని ఎంపీడీవో రామాంజనేయరెడ్డి అన్నారు. అంతర్జా తీయ మహిళా దినోత్సవం వారోత్సవాలలో భాగంగా 7వరోజు ఐసీడీఎస్ ఆధ్వర్యంలో స్థానిక అహోబిలాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాల (మెయిన్)లో మైదానంలో ఐసీడీఎస్ సిబ్బంది, విద్యార్థినిల ఆధ్వర్యంలో నిర్వహించిన 2కే రన్ ను పులివెందుల ఎంపీడీఓ రామాంజనేయులు రెడ్డి, ఐసీడీఎస్ సీడీపీఓ శ్రీలత, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు లు శుక్రవారం ప్రారం భించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ అన్ని రంగా లలో మహిళలు ఇంట, బయట ఎందు లోనూ తీసిపోకుండా అన్నింటిలోనూ ముందంజలో ఉండాలని, ఆర్థికంగానూ, సామాజి కంగా, మానసికంగాను, శారీరకంగాను దృఢంగా ఉంటూ దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో ఐసీడీఎస్ సూపర్ వైజర్ లు మాబున్ని, సరితా దేవి, పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

బియ్యం వ్యాపారంపై క్లారిటీ - వ్యాపారం అక్రమం కాదు

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు ప్రముఖ బియ్యం వ్యాపారి సూరిశెట్టి ప్రసాద్ గుప్తా మీడియా సమావేశం మాట్లాడుతూ తాను 25 సంవత్సరాలుగా ధాన్యం కొనుగోలు చేసి తద్వారా బియ్యం వ్యాపారం చేస్తున్నానని ప్రభుత్వం బియ్యం టెండర్ విధానం తీసుకుని వచ్చిందని గత సంవత్సరంలో అనంతపురం జిల్లాలో ప్రభుత్వం టెండర్ ద్వారా కొనుగోలు చేసిన 25,000క్వింటాల్ కొని వాటిని పాలిష్ చేసుకుని వ్యాపారం చేశామన్నారు. ఎక్కడ మార్కెట్ ఉంటే అక్కడ అమ్ముకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది. ఒకప్పుడు ఫుడ్ గ్రీన్ లైసెన్సు కంట్రోలింగ్ సిస్టం ఉండేది దానిని ప్రభుత్వం తొలగించింది. ప్రస్తుతం బియ్యం దేశంలో ఎక్కడైనా కొనుగోలు చేసి అమ్ముకునే సదుపాయాన్ని ప్రభుత్వం కల్పించింది. భారతదేశంలో బియ్యాన్ని ఎక్కడైనా కొనుగోలు చేసి అమ్ముకునే అవకాశం ప్రభుత్వం కల్పించింది.గతంలో ప్రభుత్వం నుండి బియ్యాన్ని కొనుగోలు చేసి మార్కెట్ చేసే క్రమంలో కొందరు వ్యక్తులు నామీద ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు మేరకు అధికారులు తనమీద విచారణ చేసి ఎటువంటి తప్పిదాలు లేవని తేల్చారు. ఈ విధానంలో అమ్ముకునేందుకు ప్రభుత్వము అన్ని అనుమతులు ఇచ్చింది.ఈ విధానం తెలియక కొంతమంది అధికారులు వ్యక్తులు నాపై అపోహలు పడుతున్నారు.ప్రభుత్వ నియమ నిబంధనలు మేరకే వ్యాపారం చేస్తున్నాను అక్రమ వ్యాపారం చేయడం లేదన్నారు. మీడియా ద్వారా అనుమతి పత్రాలను కొనుగోలు పత్రాలను ఇచ్చి అపోహ లేకుండా చేయాలన్న ఉద్దేశ్యం తో తెలియజేస్తున్నాను అన్నారు.

ఆశాలు, ఏఎన్ఎం పదోన్నతి కల్పించాలి

ఆశాలకు వేతనాలు పెంచాలి - ఉద్యోగ భద్రత కల్పించాలి
ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గుంటి. వేణుగోపాల్ డిమాండ్

విశాలాంధ్ర-కడప రూరల్ : రాష్ట్రవ్యాప్తంగా ఏఎన్ఎం జి ఎన్ ఎం పూర్తి చేసిన ఆశా కార్యకర్తలకు ఏఎన్ఎం ఉద్యోగ నియామకాల నోటిఫికేషన్ జారీ చేసి ఏఎన్ఎం గా ప్రమోషన్ ఇవ్వాలని ఏఐటీయూసీ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఎస్ వెంకటసుబ్బయ్య, కడప జిల్లా అధ్యక్షులు గుంటి. వేణుగోపాల్ డిమాండ్ చేశారు. శుక్రవారం మంగళగిరిలోని వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ రాష్ట్ర కమిషనర్ కార్యాలయం ఎదుట ఏఎన్ ఎం ,జిఎన్ఎం పూర్తి చేసిన వివిధ జిల్లాల నాయకులు నిరసన కార్యక్రమం నిర్వహించి కమిషనర్ పాండియన్‌కి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఏఎన్ఎం, జిఎన్ఎం పూర్తి చేసి అర్హత కు తగిన ఉద్యోగం రాక ఆశా కార్యకర్తగా అతి తక్కువ వేతనాలకు పని చేస్తున్నారని అన్నారు. ఏఎన్ఎం పూర్తి చేసి వయోపరిమితి తీరిపోయినటువంటి ఆశా కార్యకర్తలు చాలామంది ఉన్నారని వారందరికీ వయోపరిమితి తో సంబంధం లేకుండా ఏఎన్ఎం గా పదోన్నతి కల్పించాలని డిమాండ్ చేశారు. పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగాకనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, సెలవులు మంజూరు చేయాలని, రికార్డులు సరఫరా చేయాలని, డిమాండ్ చేశారు. ఆశా వర్కర్ల సమస్యల పై కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని గత ప్రభుత్వంతో జరిపిన చర్చలలో చేసుకున్న ఒప్పందం జీవో లను ఏడాది అయినప్పటికీ ఆ జీవోలను విడుదల చేయ లేదని తెలిపారు. ఆశాలు పని ఒత్తిడితో అనారోగ్యం పాలవుతున్నప్పటికీ సెలవులు ఇవ్వడం లేదని తక్షణం సెలవులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్లకు టి ఏ, డి ఏ లు ఇవ్వాలని, సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని, వితంతు పెన్షన్లు ఇవ్వాలని, రేషన్ కార్డులు, ఇల్లు, ఇంటి స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఏఎన్ఎం, జి ఎన్ఎం చేసిన ఆశా కార్యకర్తలకు ఏఎన్ఎం గా పదోన్నత కల్పించని ఎడల రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ కడప జిల్లా నాయకులు లోకేశ్వరి, రాణి ,మల్లేశ్వరి ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీ సౌమ్యనాథ స్వామి ఆలయ హుండీ లెక్కింపు

ఆదాయంగా రూ.1,94,302లు

విశాలాంధ్ర-నందలూరు : నందలూరు శ్రీ సౌమ్య నాథ స్వామి ఆలయ హుండీని శుక్రవారం లెక్కించగా దాదాపు 1,94,302/- రూపా యలు వచ్చినట్లు ఆలయ ఇన్స్పెక్టర్ దిలీప్ కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 24 రోజుల ఉండిని లెక్కించడం జరిగిందని అన్నారు. మొత్తం డబ్బును ఆలయ బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరిం డెంట్ హనుమంతయ్య, టీటీడీ విజిలెన్స్ అధికారి రమణారెడ్డి, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

రైతులు నాణ్యత ప్రమాణాలను పాటించాలి

విశాలాంధ్ర - జమ్మలమడుగు :కంది విక్రయించే రైతులు నాణ్యత ప్రమాణాలను పాటించాలని రాష్ట్ర బిజెపి కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు చదిపిరాళ్ల గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని నేషనల్ కో-ఆపరేటివ్ కన్స్యూమర్స్ ఫెడరేషన్ వారు కందుల కొనుగోలు కేంద్రాలలో ఫార్మర్ ఔట్రీచ్ ప్రోగ్రాం ను ఏపీ మార్క్‌ఫెడ్ అనుబంధంతో వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏపీ మార్క్‌ఫెడ్ డైరెక్టర్ వంగల శశి భూషణ్ రెడ్డి హాజరయ్యారు. రైతులకు ఫ్రీ రిజిస్ట్రేషన్, ప్రోక్యూర్మెంట్ అవేర్నెస్ మరియు పీఎం కిసాన్, సేంద్రీయ వ్యవసాయం యొక్క ప్రాధాన్యతలు గురించి ఈ కార్యక్రమంలో చర్చించడం జరిగింది. డైరెక్టర్ వంగల శశి భూషణ్ రెడ్డి మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని దళారుల బారిన పడకుండా ప్రభుత్వం నిర్ణయించిన కనీసం మద్దతు ధర రూ. 7550 కు విక్రయించుకోవాలని కోరారు. మహిళా దినోత్సవం సందర్భంగా ఎస్.ఉప్పలపాడు మహిళా రైతు కులాయమ్మను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్సిసిఎఫ్ స్టేట్ హెడ్ అలోక్ పానిగ్రాహి, ఏపీ మార్క్‌ఫెడ్ జిల్లా అధికారి పరిమళ జ్యోతి, మోరగుడి సర్పంచ్ సీ.జే కొండయ్య, జమ్మలమడుగు వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు దానిరెడ్డి సుబ్బ కొండారెడ్డి, జమ్మలమడుగు మార్కెట్ యార్డ్ అధికారులు, ఎన్సిసిఎఫ్ సిబ్బంది, రైతులు, మహిళలు మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎర్రచందనం దుంగలు స్వాధీనం

ముగ్గురు స్మగ్లర్ల అరెస్టు - రెండు మోటారు సైకిళ్లు స్వాధీనం

విశాలాంధ్ర - బద్వేలు : బద్వేలు అటవీ ప్రాంతంలో 34 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకోవడంతో పాటు ముగ్గురు స్మగ్లర్లను టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి రెండు మోటారు సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్. సుబ్బారాయుడు ప్రత్యేక కార్యాచరణలో భాగంగా టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ. శ్రీనివాస్ ఆధ్వర్యంలో డీఎస్పీ జి. బాలిరెడ్డి మార్గ నిర్దేశకత్వంలో మేరకు ఆర్ఐ చిరంజీవులుకు చెందిన ఆర్ఎస్ఐ పి.నరేష్ టీమ్ గురువారం నుంచి బద్వేలు అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేపట్టారు. సి.రామాపురం సమీపంలో ఎద్దులబోడు వద్ద రెండు మోటారు సైకిళ్లపై ముగ్గురు వ్యక్తులు కనిపించారు. వీరు టాస్క్ ఫోర్స్ పోలీసులను చూసి పారిపోయే ప్రయత్నం చేశారు. అయితే టాస్క్ ఫోర్స్ సిబ్బంది వెంబడించి పట్టుకున్నారు. ఆ చుట్టుపక్కల పరిశీలించగా 34 ఎర్రచందనం దుంగలు లభించాయి. పట్టుబడిన వారిని కడప జిల్లాకు చెందిన వారిగా గుర్తించారు. వారి నించి మోటారు సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. దుంగలతో సహా స్మగ్లర్లను తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్ కు తరలించారు. వీటి విలువ రూ. 35లక్షలు ఉంటుందని అంచనా వేశారు. ఈ కేసును ఎస్ఐ రఫీ నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

విశాలాంధ్ర- పెద్దమండ్యం : మండలంలో ఇంటర్ ఫస్ట్ ఇయర్ మరియు సెకండ్ ఇయర్ చదువుతున్న విద్యార్థులు కలిచెర్ల జూనియర్ కాలేజీలో ప్రసంత వాతావరణంలో పరీక్షలు జరుగుతున్నాయి ఎస్ఐ పివి రమణ ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు నిర్వహించామని వేసవి కాలంకావడంతో తాగు నీరు మరియు ఏమయినా మెడికల్ సమస్య తలెత్తిన ఏఎన్ఎంలు అక్కడే ఉండేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరగిందని కాలేజీ సిబ్బంది పరీక్షలు నిర్వహిస్తున్న అధికారి తెలిపారు.

ఘనంగా మహిళా దినోత్సవం వేడుకలు

విశాలాంధ్ర-రామాపురం : లక్కిరెడ్డిపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని రామాపురం మండలం సెక్టార్‌లోని సూర్య నారాయణపురం అంగన్వాడి కేంద్రం నందు శుక్రవారం ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్‌వైజర్ పద్మావతమ్మ మాట్లాడుతూ మహిళలు విద్యతో పాటు అన్ని రంగాలలో రాణించాలన్నారు. మహిళల హక్కులు, సాధికారిక, సమానత్వం, భ్రూణ హత్యలపై అవగాహన కల్పించారు. అలాగే మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ బేటి బచావో బేటి పడావో మంచి కార్యక్రమాన్ని చేపట్టారని అన్నారు. బాల్య వివాహాల వలన కలుగు అనర్థాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ హుస్సేనమ్మ, సుజాత, పద్మజ, రాణి, అంగన్వాడి వర్కర్లు, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

జనసేన పార్టీ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మైదుకూరు జనసేన పార్టీ ఇన్‌చార్జ్ పంధిటి మల్హోత్రా ఆధ్వర్యంలో, ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి, కడప పార్లమెంట్ సమన్వయ కర్త తాతంశెట్టి నాగేంద్ర మరియు జనసేన పార్టీ ఉమ్మడి కడప జిల్లా టీడీపీ-జనసేన సమన్వయ కర్త సుంకర శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 14న కాకినాడ జిల్లా పిఠాపురం చిత్రాడలో జరగనున్న జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మైదుకూరు నియోజకవర్గం నుంచి పెద్ద సంఖ్యలో జనసేన కార్యకర్తలు హాజరై సభను జయప్రదం చేయాలని కోరారు. జనసేన పార్టీ 100శాతం స్ట్రైక్ రేటుతో జరుగుతున్న ఈ ఉత్సవంలో అందరూ పాల్గొనాలని, దానికి కావాల్సిన ఏర్పాట్లను నియోజకవర్గ నాయకులు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. సమావేశంలో చిరుగూరి కృష్ణమూర్తి, శ్రీరాం వంశీ, గోగు భరత్, భూమిరెడ్డి సిద్ధాంత్, ఐటీ కోఆర్డినేటర్ వెంకటేష్, కరిముల్లా, పంధిటి అజేష్, వీర మహిళలు సుజాత, సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

అన్ని రంగాలలో మహిళా సాధికారతను ప్రోత్సహించాలి

- ఎస్బిఐ చీఫ్ మేనేజర్ జగదీష్

విశాలాంధ్ర-రాయచోటి: అన్ని రంగాలలో మహిళా సాధికారతను సాధించే దిశగా మహిళల స్వతంత్ర నిర్ణయాలను ప్రోత్సహించాలని ఎస్బిఐ చీఫ్ మేనేజర్ ఎస్డిఐవిఎస్ జగదీష్ అన్నారు. మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో రాయచోటి ప్రధాన బ్రాంచ్ నందు సాయి ప్రశాంత్ హాస్పిటల్, డాక్టర్ అగర్వాల్ కంటి ఆసుపత్రి వారు సంయుక్తంగా ఖాతాదారులు, ఇతరులు దాదాపు 200 మందికి ఉచితంగా జనరల్ హెల్త్ చెకప్, కంటి పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ సాయి కృష్ణ, డాక్టర్ వీరాంజనేయులు ఈ వైద్య పరీక్షలను చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఎస్బిఐ చీఫ్ మేనేజర్ మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు బహుముఖ పాత్రలు పోషిస్తూ అన్ని రంగాలలో తమ సత్తా చాటుతున్నారని చెప్పారు. ఉచిత వైద్య శిబిరం నిర్వహించినందుకు చీఫ్ మేనేజర్, బ్యాంకు సిబ్బందికి ఖాతా దారులు తమ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ఆంజనేయులు, ఏఎల్డిఎం వన్నూరు భాష, బ్యాంకు, ఆసుపత్రి సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు.

డిప్లొమా కోర్సులను నడపడానికి అనుమతి మంజూరు

విశాలాంధ్ర-రామాపురం : రాష్ట్ర ప్రభుత్వం భాస్కర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (బిట్స్)లో డిప్లొమా కోర్సులను నడపడానికి అనుమతి మంజూరు చేసిందని బిట్స్ కాలేజ్ కరస్పాండెంట్ మన్నూరు భాస్కర్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (60 సీట్లు), ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ (60 సీట్లు), ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ (60 సీట్లు) ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్ (60 సీట్లు) వంటి డిప్లొమా కోర్సులను ప్రారంభించడానికి అనుమతి లభించింది అని అన్నారు. ఈ ప్రాజెక్టును అమలు చేయడంలో సహకరించిన సాంకేతిక రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు భాస్కర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ మేనేజ్మెంట్ కృతజ్ఞతలు తెలియజేసారు.

ఫ్రైడే-డ్రైడే కార్యక్రమం :డిఎంహెచ్‌వో

విశాలాంధ్ర -కడప : కడప జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కే. నాగరాజు ఫ్రైడే-డ్రైడే కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఫ్రైడే-డ్రైడే సందర్భముగా కడప నగరములోని నాగరాజుపేట వీధి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నాగరాజుపేట నందు ర్యాలీ నిర్వహించి మరియు ఇంటి చుట్టుపక్కల పాత టైర్లు, త్రాగి పడవేసిన కొబ్బరి బొండాలు లేకుండా చూసుకొని, నిల్వ ఉన్న నీటిలో లార్వా లేకుండా చూచుకొనవలెనని, పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి అని, వారానికి రెండుసార్లు డ్రమ్ములన్నీ శుభ్రం చేసుకుని ఆరబెట్టిన తర్వాత తిరిగి నీటిని పట్టుకోవాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు వరుణ్, ఎపడమోలజిస్ట్ కాజా మొహిద్దిన్, ఏ. ఎం. ఓ. వెంకట్ రెడ్డి, డిప్యూటీ డెమో రమణమ్మ, ఎం. పి. హెచ్. ఈ. ఓ. శేఖర్ రెడ్డి, సూపర్వైజర్, ఏ.ఎన్.ఎం. మరియు ఆశాలు పాల్గొన్నారు.

బాలికల విద్య వికాసానికి కృషి చేయండి:కమీషనర్

విశాలాంధ్ర-యర్రగుంట్ల : కమలాపురం నగర పంచాయతీ పరిధిలో విద్యను అభ్యసిస్తున్న బాలికలను ఉత్తమ విద్యారినిలుగా తీర్చిదిద్ది క్రమ శిక్షణ, వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని మున్సిపల్ కమీషనర్ పగడాల జగన్నాథ్ కోరారు. స్థానిక గిడ్డంగి వారి వీధి అంగన్‌వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన భేటీ బచావో భేటీ పడావో కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రాలకు ప్రభుత్వం అందజేస్తున్న వాటిని సద్వినియోగ పరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ రాణి, 1వ సచివాలయం ఏఎన్ఎం ధనలక్ష్మీ పాల్గొన్నారు.

మెగా డిఎస్సికి ఆన్ లైన్ లోఉచిత శిక్షణ

- జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి సురేష్

విశాలాంధ్ర-రాయచోటి: మెగా డిఎస్సికి సిద్ధమవుతున్న అభ్యర్థులకు ఆన్ లైన్ లో ఉచిత శిక్షణ ఇవ్వబడుతుందని జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ అధికారి సురేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మెగా డీఎస్సీకి సిద్ధమవుతున్న అభ్యర్థులకు ఉచిత శిక్షణ ఇవ్వబడుతుందన్నారు. మెగా డిఎస్సి కి ఆన్లైన్ ద్వారా ఉచిత శిక్షణ పొందేందుకు బీసీ, ఈబీసీ కేటగిరీలకు చెందిన అర్హులైన అభ్యర్థులు ఈ నెల 10 నుండి దరఖాస్తు చేసుకోవాలన్నారు. టెట్ అర్హత సాధించిన అభ్యర్థులు సొంత జిల్లాలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అర్హులైన వారు రాయచోటిలోని బీసీ సంక్షేమ శాఖ కార్యాలయం (గిరిజన బాలుర పాఠశాల వెనుక, రాజంపేట రోడ్డు) నందు దరఖాస్తులు పొంది అక్కడే సమర్పించి, మరిన్ని వివరాలు పొందవచ్చునని తెలిపారు.

కేఎస్ఆర్ఎం విద్యార్థుల సేవలు అభినందనీయం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : స్థానిక కెయస్ఆర్ఎం ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు శుక్రవారం ప్రమాదకరమైన రోడ్డును శుభ్రం చేశారు. చాలా కాలంగా ఎంతోమంది ఇబ్బంది పడుతున్న రాయచోటి-పులివెందుల రింగ్ రోడ్డు వద్ద రైల్వే బ్రిడ్జి సమీపంలో చెల్లాచెదురుగా పడి ఉన్న రాళ్ల కారణంగా ప్రమాదకరమైన రోడ్డును 25 మంది విద్యార్థులు శుభ్రం చేశారు.రోడ్డుపై చెల్లాచెదురుగా పడి ఉన్న రాళ్ల కారణంగా ఈ ప్రాంతం మరింత ప్రమాదకరంగా మారింది. కనీసం 15 మోటార్‌సైకిల్ ప్రమాదాలకు గురయ్యాయి ప్రమాదకరమైన రహదారి నుండి కంకర మరియు రాళ్ళ ను తొలగించడం ద్వారా, విద్యార్థులు ఈ సమస్యాత్మక ప్రాంతంలో మరిన్ని ప్రమాదాలను నివారించే అవకాశం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి:జెసి

విశాలాంధ్ర-గాలివీడు: ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ ఆకాంక్షించారు.శుక్రవారం మండలకేంద్రంలోని స్థానిక గౌతమ్ పాఠశాల,రవిచంద్ర పాఠశాల వార్షికోత్సవం సందర్భంగా ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులు నిర్దేశించినటువంటి మార్గదర్శకాలను చక్కగా పాటించాలని,అందుకోసం లక్ష్యాలు సాధించే విధంగా శ్రమించాలని అన్నారు. తరగతి గదిలో బోధించిన విషయాలు విద్యార్థుల జీవితాలపై చాలా ప్రభావం చూపడంతో పాటు ఉపాధి అవకాశాలను మెరుగుపరుస్తుందని అన్నారు. పదవ తరగతి విద్యార్థులకు జీవితంలో తొలిమెట్టు పాఠశాల అని క్రమశిక్షణతో విద్యా విలువలను మెలకువలను ఉపాధ్యాయుల నుండి నేర్చుకొని ప్రతి ఒక్కరు మంచి మార్కులు సాధించాలన్నారు. పాఠశాల విద్య విద్యార్థులకు భవిష్యత్తులో ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.ప్రతి ఒక్కరిలో నీతి నిజాయితీ క్రమశిక్షణ అలవర్చుకోవాలన్నారు.పదవ తరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించి పాఠశాలతో పాటు తల్లిదండ్రులకు పేరు తీసుకురావా లన్నారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయులు నిర్దేశించినటువంటి ఆశయా లను సాధించే దిశగా ప్రయత్నం చేయాలన్నారు. అనంతరం విద్యా ర్థులు ప్రదర్శించిన సాంస్కృతి కార్యక్రమాలు చూపరులను ఆకట్టు కున్నాయి.ఈకార్యక్రమంలో తాసీల్దార్ భాగ్యలత,మోటివేట్ స్పీకర్ రామ్మూర్తి,పాఠశాల యాజమాన్యం సైజు థామస్,షింటో ఇమ్మను యల్,ప్రిన్సిపల్ లిజా జాయ్,లిక్షన్ పాల్ పాల్గొన్నారు.

పసుపు పంటకు ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించాలి

జిల్లా రైతు సంఘం అధ్యక్షులు ఎంవి సుబ్బారెడ్డి

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కడప జిల్లా సమితి ఆధ్వర్యంలో ఒంటిమిట్ట మండలంలోని ఒంటిమిట్ట గ్రామం యందు పసుపు రైతులు రాచయ్య తిరుపాలు, పొలాలను సందర్శించి పసుపు పంటను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా రైతు రాచయ్య తో మాట్లాడడం జరిగింది రైతు రెండెకరాలలోదాదాపు మూడు లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి సాగు చేయడం జరిగిందన్నారు దిగుబడి 30 నుండి 35 క్వింటాళ్ల వరకు ఈ లెక్కన క్వింటా పన్నెండు వేల రూపాయలు అయితే గిట్టుబాటు అవుతుందని పైరు కోయకముందు క్వింటా ధర 10 నుంచి 11 వేల రూపాయలు ఉండింది, ఏడు నుంచి 8 వేల రూపాయలు కు తగ్గిపోవడంతో పెట్టిన పెట్టుబడులు కూడా వచ్చే పరిస్థితి లేదని వాపోయాడు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సుబ్బారెడ్డి మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు పెట్టి పెట్టిన పెట్టుబడులు చేతికి రాక చేసిన శ్రమ వృధా కావడంతో దిక్కుతో చని పరిస్థితిలో రైతాంగం ఉంటుందని దీన్ని నివారించి రైతులకు గిట్టుబాటు ధర 12 వేల రూపాయలు మద్దతు ధర ప్రకటించి ప్రభుత్వ సంస్థలైన నాఫెడ్ , మార్క్ఫెడ్, ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు, ఒంటిమిట్ట చెరువు నీటి సంఘం వైస్ చైర్మన్ కట్టా యానాదయ్య, రైతులు రాజయ్య, తిరుపాలు, సుబ్బరాయుడు, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి: ఎమ్మెల్సీ

విశాలాంధ్ర -మైలవరం : మండలంలోని దాల్మియా సిమెంట్ పరిశ్రమ వల్ల ఇబ్బందులు పడుతున్న రైతుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ అధికారులు కృషి చేయాలనీ శాసనమండలి సభ్యులు పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి వైకాపా నాయకులు గిరిధర్ రెడ్డి కోరారు. దాల్మియా ఫ్యాక్టరీ నుండి వెలువడే దుమ్ము,ధూళి కాలుష్యం వల్ల పండించిన మిరప పంటకు సరైన దిగుబడి రాక దుగ్గనపల్లి గ్రామానికి చెందిన చీపాటి మోషే ఆత్మహత్య చేసుకోవడంతో ఎమ్మెల్సీ దుగనపల్లె గ్రామంలో పర్యటించి మోషే కుటుంబసభ్యులను ఓదార్చి, మోషే అంత్యక్రియ కార్యక్రమంలో పాల్గొని వారి యొక్క కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఇప్పటికైనా కలెక్టర్ రెవెన్యూ డిపార్ట్మెంట్ వారు మరియు సంబంధిత అధికారులు చొరవ తీసుకొని పబ్లిక్ హియరింగ్ నోటిఫికేషన్ వెంటనే రద్దు చేసి దాల్మియా యాజమాన్యం వారితో మాట్లాడి నావాబుపేట,దుగ్గనపల్లి,చిన్న కొమెర్ల గ్రామాల ప్రజలు,రైతుల సమస్యలు పరిష్కారం చూపి తర్వాత ప్లాంట్ పెంపుదల చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మండల వైకాపా నాయకులు శివగురివి రెడ్డి, నావబుపేట భాస్కర్ రెడ్డి, రామాంజనేయులు యాదవ్ తదితరులు మోషే కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలిపారు.

క్షత్రియుల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యం

రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్‌గా

ప్రమాణ స్వీకారం చేసిన అద్దేపల్లి ప్రతాప్ రాజు

విశాలాంధ్ర -రాజంపేట: రాష్ట్రంలో ఉన్నటువంటి క్షత్రియుల సంక్షేమానికి, అభివృద్ధికి పెద్దపీట వేస్తానని రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ గా ప్రమాణ స్వీకారం చేసిన అద్దేపల్లి ప్రతాప్ రాజు అన్నారు. శుక్రవారం విజయవాడ ఎస్ ఎల్ వి గ్రాండ్ లో రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ ఎండి మహేశ్వర రాజు, చైర్మన్ సూర్యనారాయణ రాజు ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి క్షత్రియులు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు కూటమి ప్రభుత్వం ద్వారా సహాయ సహకారాలను అందిస్తామన్నారు. పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందజేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తనమీద ఉన్నటువంటి నమ్మకంతో ఇచ్చిన అవకాశాన్ని దుర్వినియోగం చేయకుండా క్షత్రియుల అభివృద్ధికి ప్రత్యేక బాటలు వేస్తానన్నారు. క్షత్రియ వెల్ఫేర్ కార్పొరేషన్ విధి విధానాలను తూచా తప్పకుండా పాటిస్తాను అన్నారు. ముఖ్యంగా తనకు ఈ పదవి రావడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి కుమార్, పట్టణ అధ్యక్షులు దగ్గుపాటి సుబ్రహ్మణ్యం నాయుడు, నందలూరు టిడిపి నాయకులు గంటా గోపి, సుందర్ కుమార్ రాజు తదితరులు పాల్గొన్నారు.

12న మహా ధర్నాను జయప్రదం చేయండి

విశాలాంధ్ర -బ్రహ్మంగారిమఠం : మండలంలోని సుందరయ్య భవనంలో వ్యవసాయ కార్మికుల డిమాండ్ల సాధనకై మార్చి 12న మహా ధర్నాను జయప్రదం చేయాలని కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు గోవింద్, సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్ లు మాట్లాడుతూ రాష్ట్రంలో రెండు కోట్ల మంది పేదలు గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్నారని వారికి సొంత ఆస్తులు లేక చదువుకున్న వారికి ఉద్యోగ అవకాశాలు లేక పొట్టకూటి కోసం ఏ పని దొరికితే ఆ పనికి డిగ్రీ పీజీ చదువుకున్న విద్యార్థులు ఆటో భవన నిర్మాణ ఉపాధి హామీలకు వెళు న్నారని, ఆ పనుల్లో కూడా పోటీ పెరిగి చేతినిండా పని దొరకక సుదూర ప్రాంతాలకు వలసలు వెళ్తున్నారని వారు అన్నారు. ఈ మహా ధర్నాలో జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామం నుంచి పేదలు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో గురు బ్రహ్మాచారి, శ్రీనివాసులు, ఆంజనేయులు, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.